# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ఏలూరు | సంపుటి:01 | సంచిక:49 | శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana





ఎన్టీఆర్ మెమోరియల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025లో రన్నర్ అప్ గా నిలిచిన కడప జిల్లా జట్టు



# మున్సిపల్ శాఖకు చేతులెత్తి మొక్కాల్సిందే..

-ప్లానింగ్ సెక్రటరి ప్లాన్ పక్కా గా చేస్తారంట ..
-తూకం బట్టి తీర్పులు ఉంటాయ...?
-ఆ కన్నాలు ఎందుకు అలా వేశారు..
-ఈ కన్నాలెందుకు ఇలా వేశారు..
-కన్నానికో లెక్క...సున్నానికో లెక్క..
-మురళి మోహన నీ లీలలే వేరయా..
-వరప్రసాద నీ వరాలలో ఉన్న మాయే వేరయా..

-ఓ కమిషనర్ గారు మీరు కనులారా చూడరా..
-ఓహో ఇక్కడ చైతన్యం ఉంది కాబట్టి చిన్న కన్నాలు వేశారా..
-ఆ డివిజన్ అంటే అంత చులకనగా ఉందా..
-ఈ డివిజన్ ఎంతంటే అంతేనా..
-డివిజన్ డివిజన్ కొక డెమొక్రసి ఉందా..
-అక్కడ అయితే అబద్దాల వాయిస్,అసత్యపు మాటలే కనిపించాయిగా..

-ఇక్కడంతా సత్యం మాత్రమే ఉందనిపించిందా..
-ఈ అవినీతి అధికారుల తీరే వేరు కదా..
-వీరి అక్రమం కోసం ఇంకెన్ని అక్రమాలు చేస్తారో గా..
-లోకాయుక్త తీర్పు వస్తేనే వీరికి తగిన గుణపాఠం అవుతుందేమో..
-ఎందుకింత అన్యాయం... ఏమిటీ అరాచకం..

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"చట్టానికి కళ్ళు లేవు తమ్ముడున్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడువాదమాడి గెలిచిందే వేదమటబుజువయ్యిందే ఇక్కడ సత్యమటపిల్లి ఎలుకల నడుమ ఎందుకు సాక్ష్యంఎలుకే పిల్లిని తిందని పెద్దల వాదం.. గుడిసెలోన దొరికిందా సానిదటమేడలోని ఆట నాగరీకమటకూడులేక ఒప్పుకుంటే నేరమటతప్పతాగి విప్పుకుంటే నాట్యమట..

మిగతా 2లో



# ఇకపై గేర్ మార్చాలి

-శాఖలపరంగా పెర్ఫార్మెన్స్ పెంచాలి
-రాబోయే 3నెలలు ప్రజల్లోనే మంత్రులు ఉండాలి
-విద్యుత్ ఛార్జీలు తగ్గాలి
-బడులు తెరిచేనాటికి డీఎస్సీ పూర్తవ్వాలి
-కేబినెట్ భేటీ ముగిశాక మంత్రులతో వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు చర్చ

2

మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు క్లాస్ పీకారు. మంత్రులు ఇప్పటి వరకు ఏదో చేశారని...ఇకపై గేర్ మార్చాలి అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు చదివి వినిపించారు. 'మొదటి 6నెలలు పర్వాలేదని.... ఇక ఊరుకునేది లేదని హెచ్చరించారు.'శాఖలపరంగా ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చిలో మన బడ్జెట్ వస్తుంది. ఢిల్లీలో వివిధ శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి'అంటూ సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు హితబోధ చేశారు.

## కేబినెట్ నిర్ణయాలు ఇవే..

ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. అలాగే సుమారు రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. గతంలో పెండింగ్‌లో ఉన్న నీరు-చెట్టు పనుల బిల్లుల చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో మంత్రివర్గ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయా లకు ఏపీ కేబి నెట్ ఆమోదం తెలి పింది. ఎంఎ స్ఎంఈ పాలసీలో మార్పులకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా పారి శ్రామికవేత్తలకు చేయూతనందించేలా ఈ పాలసీలో మార్పులు చేశారు. పారిశ్రామికవేత్తలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 'వచ్చే విద్యా ఏడాది నుంచి తల్లికి వందనం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా పై దృష్టి పెట్టాలి. లిక్కర్ షాపుల మార్జిన్ 10.5నుంచి 14 శాతానికి పెంపునకు కేబినెట్ అంగీ కారం తెలిపింది. మరోవైపు అన్నదాత సుఖీభవ విధివిధానాలపై మంత్రి వర్గంలో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు.

## అమరావతి నిర్మాణ పనులు.. టెండర్లకు ఈసీ అనుమతి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతిచ్చింది. కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్‌డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.



# ఓరి కసాయి.. ఇంకెన్ని కొంపలు కూలుస్తావ్

-స్త్రీ అంటే అంత చులకనగా ఉంటుందా...
-భార్యను తల్లి చెల్లి చెలిగా ,కన్న కూతురిగా వర్ణించవచ్చు..
-కూతురిలో కూడా కామాన్ని చూశావంటే..
-కాసులాంటవు... కూతురంటావు... కానీ మాటలంటావు..
-అదేమి నాలుకనా...తాటి మట్టానా ..
-అమ్మవారి పేరు చెప్పి ఇన్ని అపచారాలు చేస్తావా ..
-మళ్ళీ ఎన్నేన్నో అప్రచ్చాపు కూతలు కూస్తావా..
-తాంబులాలూ ఇచ్చి తన్నుక చచ్చేలా చూస్తావా..
-అన్ని కానీ పనులు చేస్తూ అమ్మవారి మీద ఒట్టేస్తావా..
-ఓరి నీ అహంకారం తగలెయ్యా..
-నీ తప్పుడు కూతలకు కఠిన శిక్ష పడక పోతుందా..
-కాలం చాలా గొప్పది...కాలమే సమాధానం చెప్పక పోదా...
-ఎందుకురా నీకింత పోగాలం..
-ఓరి నీచుడా నీవింత దిగజారి బ్రతకాల..
-నీ బ్రతుకే నటన... అలా అందరి -బ్రతుకులపై బురద జల్లుతావా..
-గురువు గురువు అనాలని ఆసపడటం కాదు ఆ అర్థం తెలుసా గుడ్డివాడ..
-నీ గుడిచేటి పనులు తెలిస్తే నీ దారేమిటో తెలుసా..
-గుండెల మీద పెట్టుకున్నానంటూ ఇంత గబ్బు కూతలు కుస్తావా..
-ఆ చెలి ఇప్పుడు నీ నిచ్చెలి అయిందా...
-నాడెందుకు నీచపు కూతలు కూసి నేడెందుకు నవ్వులు పువ్వులు పూస్తున్నావ్...
-ఓరి పనికి మాలిన వాడ నీ పాపానికి ప్రాయచ్చిత్తం ఉండదేమో..
-నీ పాపం పండక తప్పదు...పాపాల పుట్ట పగలక పోదు..
-ఓరి పాపాత్ముడా నీకెందుకింత పోగాలం..
-ఎవరీ పాపాత్ముడు.. ఏమిటా పాపాలు...

పూర్తి కథనం సవివరంగా రేపటి సంచిక లో..
(కృష్ణ సింధు ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

# మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన సీఎం చంద్రబాబు

2

## విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్

-భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న
-ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య
-అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదన్న జగన్
-లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్న
-ఎవరినో ఒకరిని ఇరికించడం వాళ్లకు అలవాటేనని మండిపాటు



## జగన్ కు మతి భ్రమించింది: పయ్యావుల కేశవ్

30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కంటున్నారంటూ కేశవ్ ఎద్దేవా
కేడర్ లో నమ్మకం నింపడానికి ప్రయాసపడుతున్నారని వ్యాఖ్య
జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయన్న కేశవ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైసీపీ అధినేత జగన్ పై ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కనడంలో తప్పు లేదని... అయితే ఆ కలలను నిజం అనుకోవడంలోనే ఇబ్బంది ఉందని అన్నారు. జగన్ ఆ మాత్రం కలలు కనకపోతే... ఆయనకు, ఆయన కేడర్ కు నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. జగన్ కు మతి భ్రమించిందని అన్నారు.

కేడర్ లో నమ్మకం నింపడానికి, మనసుకు సర్ది చెప్పుకోవడానికి జగన్ ప్రయాస పడుతున్నారని కేశవ్ అన్నారు. అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ కలలు కల్లలుగానే మిగిలి పోతాయని చెప్పారు.

# మున్సిపల్ శాఖకు చేతులెత్తి మొక్కాల్సిందే..

మొదటిపేజీ తరువాయి

అది నాట్యమటఒకరు ఎంచుకున్న దారి పెడదారిమార్గాలే వేరుగాని గమ్యం ఒకటేమార్గాలే వేరుగాని గమ్యం ఒకటేఎవరు గెలిచినా గాని గెలుపు తల్లిదే..గెలుపు తల్లిదేఇక్కడున్నదొక్కటే కొట్టి బ్రతకడందొంగ దొరై తిరగడంచట్టానికి కళ్ళు లేవు తమ్ముడున్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడు"అని ఓ సినిమా లో పాడిన అద్భుత మైన పాట ...అది పాట అని పాటగానే చూస్తే పపాడయ్యి పోవడం ఖాయం అన్నది నేటి పరిస్థితి చూసి అర్థం తెలుసుకోవాల్సి వస్తోంది. ఎందుకు ఇలా అనవల్సి వస్తుందని అంటే నేటి వర్తమాన కాల పరిస్థితి లో కాసుల కోసం అక్రమ కట్టడాల వెనుక ఉన్న అసత్యపు,అబద్దాల వాయిస్ లు అడిస్తున్న అద్భుతమైన ఆట పేదవాడి పాలిట శాపంగా పెద్దోడి పాలిట వరమై ఒకడికి కూడు దూరమైతే ఇంకొకడికి కడుపు నిండి కమ్మని మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్న కలికాలపు మహిమలు కనిపిస్తున్నాయి.ఈ కథ వింటే కొంత అచ్చర్యం కొంత కసి కొంత కడుపు మంట రేగి కలానికి కూడా కళంకితం తెచ్చే కారుకుతలు కూయడానికి అలాంటి రాతలు రాసి కక్కుర్తి పడటం కూడా కావచ్చునేమో కూడా..ఇంతకీ ఈ కథలోని సారాంశం ఏమిటంటే బెజవాడ కార్పొరేషన్ పరిధిలో భవానీ పురం అక్రమ కట్టడాలపై సంబంధిత అధికారులు తీసుకుంటున్న ..తీసుకున్న చర్యలు పై నిశితంగా గమనిస్తే ఏది సత్యం...ఏది అసత్యం అన్న ధోరణి అట్లే అర్థమవుతుంది. నగరంలో అనేక అక్రమ నిర్మానాలు జరుగుతున్నాయి...వాటిలో అక్రమాల ను సక్రమంగా చేసి ఎవరి సంచులు వారు నింపుకుంటున్న సంఘటనలు సాదరణమే అయినా ఒక భవాని పురం డివిజన్ పరిధిలోనే ఇన్ని రకాల నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటే సచివాలయ అధికారులు, సంబంధిత శాఖాధికారులు ఎందుకు సందు సందు ను బట్టి చలిస్తున్నారో అని అనేక రకాల చర్చలు వినిపిస్తున్నాయి.

ఎంతో కాలంగా దర్గాభూముల్లో దగా జరిగుతున్న దండిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అక్కడ నిర్మానాలపై వచ్చే వాటాల కోసం అసత్యపు పనులు అబద్దాల వాయిస్ లు చేస్తున్న అరాచకం అంత ఇంతా కాదని కోడై కూస్తున్న కట్టడాల వెనుక ఉన్న కాసుల పందేరం లో కుమ్మక్కై కొట్లాడకు చచ్చి కేసుల మీద కేసులు అయ్యే స్థాయికి వచ్చినా ఇంకా కక్కుర్తి పనుల్లో నిమగ్నమయ్యారనే విషయాలు తెలిస్తే ఏమిరా ఈ కలికాల మహిమ అని కన్నీరు కారుస్తున్నారు అక్కడ ఇల్లు కట్టుకునే వారు. ఇక ఇటీవల జరిగిన ఓ సంఘటన దారుణంగా అనిపించక తప్పడం లేదు.స్థానిక 40 డివిజన్ లో ఓ ఇంటి నిర్మాణం చేసిన వారం తరువాత కొన్ని అసత్యపు అబద్దాల వాయిస్ లు వాటికి తోడైనా అక్షర జ్ఞానం లేని అల్లరి మూకలతో ఆ స్లాబ్ ను అడ్డదిడ్డంగా కన్నాలు వేశారు.అందుకు ఆ ఏరియా ప్లానింగ్ సెక్రటరి,ఆపై ఉన్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్, ఆపై ఉన్న సిటీ ప్లానర్ కు సెల్యూట్ చేయాలి.అక్రమ నిర్మాణం పై అత్యంత కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకున్నందుకు. మరి అదే స్థాయిలో 42 వ డివిజన్ లో అంటే స్థాయిలో ఎందుకు అంత కఠినమైన చర్యలు తీసుకోలేదనేది ఇక్కడ ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి.చట్టమన్నది ఒకరికి చుట్టం మరొకరి చుట్టం కాకుండా రోజుల వ్యవధిలో ఎలా మారిపోయాయో అన్నదే ఇక్కడ అందరిని అచ్చర్యం కలిగిస్తోంది. అంటే అక్కడ పిర్యాదు లో అలా చేవమని ఇక్కడ ఫిర్యాదులో ఇలా చేయుమని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ లో ఏదయినా తీర్మానం చేసి ఈ తప్పుడు ,అవినీతి అధికారులకు ఇచ్చారా ..లేక తాయిలాల పంపకాలలో తేడాలున్నాయా..లేక అక్కడ లేని చైతన్యం ఇక్కడ కళ్ళకు కమ్ముకుపోయిందా అనేది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.గత ప్రభుత్వ హయాంలో గంధం ప్రసాద్ అనే అధికారి అవినీతి లీలలు ఒక్కోక్కటి పరిశీలిస్తే ఆ అక్రమ కట్టడాలు కూడా కన్నీరు మున్నీరు అవుతాయి.భార్గవుడు బంధువై వైసీపీ కార్పోరేటర్ లు కొమ్ము కాస్తే కార్పొరేషన్ కంట్లో కారం కొట్టి సిటీ ప్లానర్ ను తమ చేతుల్లో పెట్టుకుని చేసిన పనులు చుస్తే ఇంతటి పాడు వ్యవస్థలో ప్రజలు జీవిస్తున్నారా అన్న ఆవేదన వ్యక్తమవుతుంది. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో కొంత మేర పద్దతి తప్పి చేయాల్సిన పరిస్థితి ఉందనేది జగమెరిగిన సత్యం. కానీ అసలు పద్ధతే లేకుండా పైసలిచ్చుకో ఎన్ని పద్ధతి లేని పనులు అయినా చేసిన పట్టించుకోకుండా ఉంటా మనే రీతిలో ఉంటే ఇది ప్రజాస్వామ్యమా లేక ఇంకేదయినా అనే అనుమానం కలుగుతోంది. ఇలాంటి దయనీయ స్థితిలో ఉండే ఓఅక్రమ నిర్మాణం పై లోకాయుక్తా లో లొల్లి జరుగుతుంది ఆ తీర్పు పూర్తిగా వస్తే మొట్ట మొదట ఈ బెజవాడ కార్పొరేషన్ లో భవానిపురం డివిజన్ లో కూల్చడాలు ఎన్ని ఉంటాయో కార్పొరేషన్ లో ఉన్న ప్రజల కళ్ళకే కనిపిస్థాయి.

# ఇకపై గేర్ మార్చాలి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగు పడాలని అందరు గేరు మార్చాలని సీఎం చంద్రబాబు చంద్రబాబు ఆదేశించారు. మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్ వివరాలను ఆయన మంత్రివర్గం సమావేశం అనంతరం చదివి వినిపించారు. దస్త్రాల క్లియరెన్స్‌లో తాను 6వ స్థానంలో ఉన్నానని చంద్రబాబు తెలిపారు. క్యాబినెట్ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. మొదటి 6 నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదన్న చంద్ర బా బు ఇకపై ఎవరినీ ఉపేక్షించనని హెచ్చరించారు. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఇక శాఖల వారిగా తీసుకోవచ్చని సీఎం స్పష్టం చేశారు.విద్యుత్ ఛార్జీలు తగ్గాలి: వివిధ పథకాల అమలుపై చేయిస్తున్న సర్వేల్లో సానుకూల స్పందన ఉందని సీఎం చెప్పారు. దావోస్ పర్యటన ఫలితం సానుకూలంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని ఆయన తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదని తెలిపారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్ని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలని సీఎం అన్నారు. పాఠశాలల పునప్రారంభంలోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. పోలవరం నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణంపైనా కీలక చర్చ జరిగింది. తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలు వచ్చే 3 నెలల్లో అమల్లోకి తీసుకొస్తున్నట్లు పునరుద్ఘాటించారు. నామినేటడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్లను కులాల వారీగా సర్దుబాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.మద్యం దుకాణాల యజమానులకు కమిషన్ పెంపు: వచ్చే 3 నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులకు సీఎం సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలక బాధ్యత తీసుకుని ప్రచారం నిర్వహించాలన్నారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. కేంద్రం ఇచ్చే 6 వేలకు రాష్ట్రం 14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు 3 విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. మద్యం దుకాణాల యజమానులకు వచ్చే కమిషన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచారు.

# మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-
మొదటి ఆరు నెలలు పర్వాలేదు. ఇక ఊరుకునేది లేదు.మంత్రులు అంతా గేర్ మార్చాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలోని మంత్రులకు సూచించారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం ఒక్కో మంత్రితో ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొందరిమంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు క్లాస్ పీకారు. ఈ సందర్భంగా కొందరు మంత్రుల ఫైల్స్ క్లియయరెన్స్‌లపై అసహనం వ్యక్తం చేశారు. ఫైల్స్ క్లియరెన్స్‌లో సాక్షాత్తు ముఖ్యమంత్రి మూడవ స్థానంలో ఉన్నారు. ఇకపోతే మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు చదివి వినిపించారు.


ఫైళ్ల క్లియరెన్స్‌లో 6వ స్థానంలో సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నారు. 10వ స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఇకపోతే 8వ స్థానంలో మంత్రి నారా లోకేశ్ నిలిచారు.

ఇదిలా ఉంటే మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్, చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. మీరంతా గేర్అప్ కావాలి...శాఖలపరంగా పెర్ఫార్మెన్స్ పెంచాలి అని మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన సీఎం చంద్రబాబు
1.ఎన్ఎండీ ఫరూక్,2.కందుల దుర్గేశ్,3. కొండపల్లి శ్రీనివాస్,4. నాదెండ్ల మనోహర్,5. బాల వీరాంజనేయ స్వామి,6. చంద్రబాబు నాయుడు,7.సత్యకుమార్ యాదవ్,8. నారా లోకేశ్,9. బీసీ జనార్దన్ రెడ్డి,10. కొణిదెల పవన్ కళ్యాణ్,11. సవిత,12. కొల్లు రవీంద్ర,13. గొట్టిపాటి రవి,14. పొంగూరు నారాయణ,15.టిజీ భరత్,16.ఆనం రామాయణ రెడ్డి,17. కింజారపు అచ్చెన్నాయుడు,18. ఎం.రాంప్రసాద్ రెడ్డి,19. గుమ్మడి సంధ్యారాణి,20. వంగలపూడి అనిత,21. అనగాని సత్యప్రసాద్,22. నిమ్మల రామానాయుడు,23. కొలుసు పార్థసారథి,24. పయ్యావుల కేశవ్,25. వాసంసెట్టి సుభాష్

# విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు



ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

# ఎన్నో ఏళ్ల కళను నిజం చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష





ప్రజాభూమి పలాస:
వజ్రపుకొత్తూరు మండలం పూండి మరియు పరిసర ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ డబల్ రోడ్డు నిర్మాణం కోసం గత సంవత్సరం అలాగా డిసెంబర్ నెలలో కేంద్రమంత్రి నితిన్ ఘట్కర్ కి మరో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో పలాస నియోజక వర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో ఢిల్లీలో వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం అందజేయడమే కాకుండా పలు తపాలుగా ఈ డబల్ రోడ్డు కోసం ఉన్నతాధికారులను సంప్రదిస్తూ ఉండడం జరిగింది. అధికారంలోకి వచ్చి 8 నెలల్లో ఈ రోడ్డు మంజూరు చేయడంలో శిరీష సహకారం మరువలేనది. నౌపడా జంక్షన్ నుండి పూండి మీదుగా బెండిగేట్ జంక్షన్ వరకు డబల్ రోడ్డుకు 47 కోట్ల 50 లక్షలతో మంజూరు కోసం ఎంఎల్ఏ కృషి మరువలేనని, స్వతంత్ర వచ్చినప్పటి నుండి అభివృద్ధికి నోచుకోని ఈ ఉద్ధానం ప్రాంతానికి ఈ డబల్ రోడ్డు చాలా ఉపయోగకరం అని గతంలో చిన్న రోడ్లు వల్ల ఎంతోమంది ప్రమాదాలు వల్ల ఇబ్బందులు పడ్డారు ఈరోజు నూతన రోడ్డు మంజూరు అవ్వటం వలన ప్రాంత ప్రజలందరూ మన గౌరవ శాసన సభ్యులకు గౌతు.శిరీష కు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అదేవిధంగా కింజరాపు అచ్చం నాయుడు , కింజరాపు. రామ్మోహన్ నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదములు.

ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం అని మాజీ ఎంపీపీ వసంతస్వామి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరరావు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ని.రమణ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు.పాపారావు,టీడీపీ నాయకులు దున్న.సన్ముఖరావు,చింత.నారాయణ. దుర్రి.నారాయణస్వామి, గర్తం. దనేశ్ ధన్యవాదాలు తెలుపున వారిలో ఉన్నారు.



# ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు అల్పాహారం

ప్రజాభూమి ప్రతి నిధి,జి.కొండూరు
ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని గంగినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించడం కోసం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 1వ తేదీ నుండి స్టడీ తరగతులను నిర్వహిస్తుండడంతో.. గతంలో విద్యార్థులకు అల్పాహారంగా శనగలు అందించేవారని ఈ సంవత్సరం ఉపాధ్యాయులే అల్పాహారం అందించడానికి పూనుకొని,10వ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిరోజు అల్పాహారాన్ని తమ సొంత డబ్బులను ఖర్చు చేసి ఉప్మా,శేనగలు తదితర అల్పాహారాన్ని అందిస్తున్నారు.దీనితో విద్యార్థులు ఉత్సాహంతో చదువుతుండడం ఆనందదాయకమని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులని విద్యా కమిటీవారు పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు వీరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జివి రామకృష్ణ ఉపాధ్యాయ కార్యదర్శి డాక్టర్ పి. నాగరాజు,ఇందిర అమీర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర స్పందన బృందాల మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని నిర్ధారించడానికి మాక్ డ్రిల్

### ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పారాదీప్ హైదరాబాద్ పైప్‌లైన్‌పై Level III ఆఫ్సైట్ మాక్ డ్రిల్ మరియు ప్రజా అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి, ప్రతినిధి జి. కొండూరు
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ 2025 (IOCL) జి.కొండూరు మండలంలో లెవల్-III ఆఫ్సైట్ మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ కార్యక్రమం పరదీప్-హైదరాబాద్ పైప్‌లైన్‌లో భద్రతా ప్రమాణాలు పెంపొందించేందుకు, అత్యవసర పరిస్థితుల్లో సమన్వ యాన్ని మెరుగుపరిచేందుకు నిర్వహించ బడింది.ఈ మాక్ డ్రిల్ అత్యవసర పరిస్థి తుల్లో ప్రతిస్పందనా విధానాలను అంచనా వేయడానికి, IOCL, జిల్లా అధికారులు మరియు అత్యవసర స్పందన బృందాల మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి ఎన్టిఆర్ జిల్లా ఉపవిభాగ అధికారి మరియు జిల్లా అత్యవసర అధికారి కవురి చైతన్య, ఉప ప్రధాన కర్మాగారాల తనిఖీ అధికారి (ఎన్టిఆర్ జిల్లా) ఎం.వి. శివకుమార్, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ టి. రాజు, జి కొండూరు మండల తహసీల్దారు చి. వెంకటేశ్వరరావు, అగ్నిమాపక అధికారి కె. నరేష్, స్టేషన్ హౌస్ అధికారి సతీష్, ఎన్డిఆర్ఎఫ్ బృందం నాయకుడు ఆర్‌కే సరోజ్, అలాగే IOCL బృందం సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ హరిహరన్ ఎ. నాయకత్వంలో హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఉపవి భాగాధికారి మరియు జిల్లా అత్యవసర అధికారి



కావురి చైతన్య మాట్లాడారు.సమన్విత కృషిని ప్రశంసిస్తూ, ప్రజల పాత్రను వివరించారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వి. శివకుమార్ భద్రత మరియు అప్రమత్తత విషయంలో IOCL బృందం చేసిన కృషిని అభినందించారు.IOCL పైప్‌లైన్ రూట్ ఆఫ్ వే లో పాటించాల్సిన సూచనలు, తప్పక తప్పించాల్సిన విష యాలు, మరియు ఏదైనా అనుమా నాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు తెలియజేయడానికి వినియోగదారుల కోసం(పరదీప్-హైదరాబాద్)పైప్‌లైన్ టోల్ ఫ్రీ18004252159.. ఉచిత టోల్ ఫ్రీ నంబర్‌ను తెలియపరిచారు.ఈ సమావేశంలో, సజాగ్ ప్రహరి ప్రోత్సాహన్ యోజన గురించి వివరాలు వెల్లడించారు.అలాగే ఇది క్రాస్-కంట్రీ ఆయిల్ పైప్‌లైన్‌పై దూకుడుగా ప్రవర్తించేవారిపై ప్రజల అప్రమత్తతను పెంపొందించేందుకు IOCL రివార్డ్ స్కీమ్ ప్రవేశ పెట్టారు.

3 ఆదివారం , ఫిబ్రవరి2, 2025
Sunday, February 2, 2025
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

## అత్యున్నత స్థానాల్లో బీసీ బిడ్డలు...ఇదే చంద్రబాబు లక్ష్యం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం నెరవేరేలా బీసీ బిడ్డలు సివిల్ సర్వీసెస్ లో ఉత్తీర్ణులై అత్యున్నత కొలువులు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆకాంక్షించారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్ ను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వంట గది, విశ్రాంతి గదులను పరిశీలించారు. అనంతరం సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మంత్రి సవిత మాట్లాడారు. మౌలిక వసతులు, భోజన సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల హాజరు, అధ్యాకుల బోధన గురించి కూడా ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు విద్యాబోధన కూడా బాగుందని అభ్యర్థులు సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ కు ధీటుగా బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్ సర్వీసెస్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. బీసీ బిడ్డలు అత్యున్నత స్థానాల్లోనూ, ఉన్నత కొలువుల్లోనూ నిలవాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారించామన్నారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలంటూ తన ఫోన్ నెంబర్ ను అభ్యర్థులకు అందజేశారు. గతంలో బీసీ స్డడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎంతోమంది సివిల్ సర్వీసెస్ లో విజయం సాధించారన్నారు. అదే స్ఫూర్తితో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. 'మీ విజయాలే రాబోయే బీసీ అభ్యర్థులకు సోపానాలని, బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ద్వారా మరింత మందికి వచ్చే విద్యా సంవత్సరం నుంచి శిక్షణ ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది. మీ నుంచి మేం ఆశించేది మీ విజయమే' అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగంలో పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి

**సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన అమెరికాకు చెందిన మాక్సీ హెూటల్స్ గ్రూప్ ఇన్వెస్టర్స్**

**సరైన ప్రతిపాదనలు, ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తామని ఇన్వెస్టర్లకు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**పీపీపీ తమ విధానమని తెలిపిన మంత్రి దుర్గేష్..**



ప్రజాభూమి ప్రతినిధి ,అమరావతి:

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో మంత్రి ఛాంబర్ లో అమెరికాకు చెందిన మ్యాక్సీ హెూటల్స్ కు సంబంధించిన పెట్టుబడిదారులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగంలో ప్రధానంగా అతిథ్య(హాస్పిటాలిటీ) రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని వారు మంత్రితో అన్నారు. మాక్సీ హెూటల్స్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయని, పర్యాటకులకు విలాసవంతమైన సౌకర్యాలు కల్పించడం తమ ధ్యేయమన్నారు. జాతీయంగా, అంతర్జాతీయంగా తమ హెూటల్స్ విస్తరించి ఉన్నాయని వారు వివరించారు. అనంతరం పర్యాటక రంగ అభివృద్ధిలో పీపీపీ విధానంలో ముందుకు వెళు న్నామని, పర్యాటక రంగానికి రాష్ట్రంలో పరిశ్రమ హెూదా ఉందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. అదే విధంగా నూతన పర్యాటక పాలసీ విధి విధానాలు, ప్రభుత్వం తరపున అందిస్తున్న రాయితీలను మంత్రి దుర్గేష్ వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ వివరణతో పెట్టుబడిదారులు ముగ్దులయ్యారు. ఈ సందర్భంగా పెట్టబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్స్ ఆసక్తి కనబరచగా అందుకు మంత్రి దుర్గేష్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సరైన డీపీఆర్, ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం తరపున సహకరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు. ఇటీవల పర్యాటక రంగంలో రూ. 1200కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, 8 కంపెనీలతో ఎంవోయూలు చేసుకున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అంతర్జాతీయ పర్యాటకులను సైతం ఆకట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు..

## మంత్రి గొట్టిపాటితో ప్రకాశం జిల్లా గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం భేటీ

**- గత ఐదేళ్లలో భారీగా తగ్గిన ఎగుమతులు, రాయతీలపై చర్చించిన ప్రతినిధులు**

**- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి గొట్టిపాటి**

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

గ్రానైట్ వ్యాపారానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తానని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సచివాలయంలో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో భేటీ అయ్యారు. గ్రానైట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలతో పాటు కూలీల కొరత, రాయల్టీ, గత ఐదేళ్లుగా తగ్గిన ఎగుమతులు, సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వంటి వాటి పైనా సమావేశంలో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ పరిశ్రమకు పూర్వ వైభవం రావాలంటే... అందరికీ ఉపయుక్తంగా మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలని వ్యాపారులు కోరారు. అదే విధంగా విద్యుత్ రాయితీతో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలనూ కల్పించి గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి గొట్టిపాటికి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సానుకూలంగా స్పందించారు. గ్రానైట్ పరిశ్రమను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.



## 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

**- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- నులిపురుగులతో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుంది**

**- చిన్నారులు, కిశోర బాలల్లో మానసిక వికాసంపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తేదీన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ శాఖల అధికారులు సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రతో కలిసి ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల జిల్లాస్థాయి అధికారులతో నేరుగా, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో వర్చువల్గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లలు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుందని.. ఎక్కువగా అలసిపోతారని, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటివాటితో పాటు బరువు తగ్గుతుందన్నారు. వివిధ శారీరక సమస్య లతో పాటు మానసిక వికాసం కూడా మందగిస్తుందని వివరించారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల బారినపడకుండా చూడొచ్చన్నారు. ఈ నెల 10న 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని.. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి, తమ పిల్లలు మాత్రలు తీసుకునేలా చూడాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (200 మి.గ్రా.), ఆపైన 19 ఏళ్ల వయసు వరకు ఒక మాత్ర (400 మి.గ్రా.) ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. అల్బెండజోల్ సురక్షితమైన మాత్ర అని.. దానిని బాగా చప్పరించి, శుభ్రమైన తాగు నీటితో కలిపి మింగాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 10న మాత్రలు తీసుకోకుండా మిగిలిపోయిన వారికి ఫిబ్రవరి 17వ తేదీన మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో గోడపత్రికల ద్వారా నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించి.. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేసేందుకు కృషిచేయాలన్నారు. మాత్రలు ఎలా వేయాలనే దానిపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థ ల్లోనూ కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. మాత్రల పంపిణీ అనంతరం చేతుల శుభ్రతపై చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేతులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచు కోవడం వల్ల ఆరోగ్యం పరంగా చేకూరే ప్రయోజనాలను వివరించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, జెడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్, డీపీవో పి.లావణ్య కుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి, ప్రోగ్రామ్ ఇన్ఛార్జ్ డా. మాధవి నాయుడుతో పాటు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పురోగతితో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**-ప్రతి మహిళా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరాలి.**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఆదాయ సృష్టి ఆర్థిక స్వాలంబనతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గొల్లపూడిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వ హించిన స్వయం సహాయక బృందాల జిల్లా సమాఖ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేదరికాన్ని రూపుమాపేందుకు, మహిళ లను ఆర్థిక సాధికారత దిశగా నడిపించి వారు స్వయం సమృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక బృందాల మహిళలు కుటుంబాలను ఉన్నతం గా తీర్చిదిద్దుకునేందుకు వీలుగా ఆర్థికంగా ఎదిగేందుకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసు కొనేలా మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు స్వయం ఉపాధి కల్పించేలా స్వయం సహాయక సంఘాల మండల జిల్లా సమాఖ్య సభ్యులకు చేతివృత్తులలో శిక్షణ అందించడం తో పాటు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నాం అన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్టాండప్ ఇండియా తదితరాలను ఉపయోగించుకొని ఆసక్తి ఉన్న యూనిట్ను ఏర్పాటుచేసి క్రమశిక్షణతో వ్యాపారం చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది 10 వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తు న్నామని.. వీటిలో దాదాపు 5 వేల యూనిట్లు సెర్ప్-డీఆర్డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు జరిగేలా మహిళలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాలు పొందే విధానం, వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించు కోవడం శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదుగి మహిళా శక్తిని నిరూపించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, ఎన్ఐఆర్డీ ప్రతినిధి మురళి, మండల జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధి నిర్ణయించిన కేంద్రం

**వాల్తేర్ డివిజన్నుత విశాఖ డివిజన్గార పేరు మార్పు**

**410 కిలోమీటర్ల పరిధిలో సౌత్ కోస్టల్ రైల్వే జోన్**

**కూటమి ప్రభుత్వం విజ్ఞప్తిని పరిగణనలో తీసుకున్న కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పాటుగా వాల్తేర్ డివిజన్ను విశాఖ డివిజన్గా పేరు మార్చి, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షిస్తాం. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్లో వాల్తేరు డివిజన్ను పూర్తిగా తొలగించడం సరికాదంటూ కూటమి ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇది ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కీలక ముందడుగు. ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం సాధించిన మరో ఘన విజయం, విశాఖ రైల్వే అభివృద్ధిలో చారిత్రాత్మకమైన ముందడుగుగా నిలిచిపోతుంది. ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన రైలు సేవలు అందించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఇది మరింత ఊతమిస్తుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు రైల్వే కేటాయింపుల్లో మరింత ప్రాధాన్యం లభించేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్కు రూ. 11,440 కోట్లు కేంద్రం నుంచి సాధించడంతో పాటు కేంద్ర బడ్జెట్లో క్యాపిటల్ షేర్ కింద మరో రూ. 3,295 కోట్లు కేటయించారు. దేశ ప్రధానే విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్లు విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. విశాఖను ఐటీ హబ్గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ గారు కృషి చేస్తున్నారు. రైల్వే జోన్ సాధించడం లో ఎంపీ ఎం. శ్రీభరత్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా చాలా కృషి చేసారు. రాష్ట్రం మరింత ప్రగతి సాధించేందుకు టీడీపీ కృషి కొనసాగిస్తుంది. కేంద్రంతో సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉంటా"మని పల్లా అన్నారు.

## మైనారిటీ సంక్షేమానికి కేంద్ర నిధులు రాబట్టుకోవాలి

**తెలంగాణ నుంచి రావాల్సిన రూ.50 కోట్లు పై దృష్టి సారించాలి**

**మైనార్టీ సంక్షేమ శాఖ సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రి ఫరూక్**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను రాబట్టుకునేందుకు ఢిల్లీకి వెళ్లి సాధించాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలోని తన ఛేషీ లో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్, కమిషనర్ శ్రీధర్, తదితర అధికారులతో మంత్రి సమీక్ష చేశారు. 2024-2025 బడ్జెట్లో కేటాయించబడిన నిధులను విడుదల చేయించుకోవడంతో పాటు, 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనార్టీ శాఖకు కావాల్సిన ఆర్థిక బడ్జెట్ సంబంధ విషయాలను క్రోడీకరించి పూర్తి నివేదిక రూపకల్పన చేయాలని ఆదేశించారు. సీసీటీవీలు,డ్రోన్లు, తదితర సాంకేతిక పరికరాలను అవసరమున్న చోట వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసం సమీపిస్తున్న నేపథ్యంలో మసీదుల నిర్వహణకు ప్రతి నెల రూ. 5000 ఆర్థిక సాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు రూ. 1 లక్ష ఆర్థిక సాయం పంపిణీకి సంబంధించి గైడ్లైన్స్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ కార్యాలయాలు ఈ-ఆఫీస్ వాడాలని, పేపర్ ఫైళ్లను వెనక్కి పంపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని దర్గాలు, పెద్దపెద్ద మసీదులు, హాస్టళ్లలో సీసీటీవీ లతో పర్యవేక్షణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మైనార్టీలకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకి అందేలా జిల్లాల వారీగా అధికారులు సమీక్షా సమావేశాలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. డీఎస్సీ కోచింగ్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు శిక్షణ, పూర్తయిన పిఎంజేవికే భవనాలకు సిబ్బంది, బడ్జెట్ కేటాయింపు, నంద్యాలలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, సిఈడీఎం శాఖ ఏర్పాటు, త్వరలో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఖాళీలను ఏపీపీఎస్సీ దృష్టికి తీసుకువెళ్లి నోటిఫై అయ్యేలా చర్యలు తీసుకోవడం, ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు, ప్రజలకు సత్వర,ఖచ్చితమైన సమాచారం అందించేందుకు వీలుగా అన్ని చర్యలు చేపట్టాలని, వెబ్సైట్లను అప్డేట్ చేయాలని తదితర అంశాలపై సమీక్షలో అధికార యంత్రాంగంతో మంత్రి ఫరూక్ కూలంకషంగా చర్చించారు.తెలంగాణ నుంచి రావాల్సిన రూ. 50 కోట్లు, ఫైలు ,,రికార్డులు పొందేందుకు హైదరాబాదుకు వెళ్లి అక్కడి అధికారులతో కలిసి రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు

### హైకోర్టు బెంచి, నల్సార్, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుపై సమీక్ష

కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు, రాజధానిలో నల్సార్ విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన స్థల సేకరణ, నిధుల కేటాయింపులు తదితర అంశాలపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. గురువారం తన పేషీ కార్యాలయంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, తదితరులతో న్యాయ శాఖకు సంబంధించి పాలనాపరమైన పలు అంశాలపై మంత్రి సమీక్ష చేశారు.

## అంగన్వాడి పిల్లలకు ఏ ఎస్ డి ఎస్ బొమ్మల పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ స్వచంద సంస్థ వారి ఆధ్వర్యంలో మండలంలోని 7 గ్రామాల్లో చొక్కన పల్లి, గొల్లగూడెం, రేకపల్లి, దారపల్లి, రామవరం, రాజుపేట, పెద్దమటపల్లి, నూతిగూడెం మరియు చింతూరు మండలంలోని 3 గ్రామాల్లో తులసిపాక, సిరిసినపల్లి, ముక్కునూరు గ్రామాలలో అంగన్వాడి పిల్లలకు విజ్ఞానానికి సంబంధించిన పజిల్స్, బొమ్మలను గురువారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నాట్వాన్ సంఘం వైస్ ప్రెసిడెంట్ సోయం నాగమణి, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12న రాష్ట్ర బంద్ కు ఆదివాసులు అంతా ఏకం కావాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర బంద్ కు ఆదివాసులు అంతా ఏకంకావాలని, చిన్న మట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట రామారావు, పిసా కమిటీ అధ్యక్షులు కోటం జయరాజు ఆదివాసులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చింతరేవూపల్లి గ్రామం వద్ద గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆదివాసులను కించపరిష విధంగా మాట్లాడటం చాలా బాధాకరమని, ఇలాంటి విషయాలను ఆదివాసుల తరుపున ఖండిస్తున్నామని, అందుకే 12న రాష్ట్ర బంద్కు ఆదివాసులంతా ఏకం కావాలని కోరారు.

## శ్రీ ఆదిలక్ష్మి దేవి అవతారంలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు

ప్రజా భూమి భీమవరం




పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు శ్రీ ఆదిలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల ఏడో తేదీన శ్రీ ధనలక్ష్మి అలంకారం ఏందో జగశ్రీ ధైర్యలక్ష్మి అలంకారం 9వ తేదీ శ్రీ గజలక్ష్మి అలంకారం, 10న శ్రీ సంతాన లక్ష్మి అలంకారం 11వ తేదీ శ్రీ విజయలక్ష్మిలంకారం 12వ తేదీ శ్రీ విద్యాలక్ష్మి అలంకారం 13వ తేదీ శ్రీ ధనలక్ష్మి అలంకారం 14వ తేదీ శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారాలు చేస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.


## ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ నిర్వహించే లాటరేట్ మైనింగ్ త్రవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ.....

## రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలో మైనింగ్ త్రవ్వకాలకు వ్యతిరేకించిన ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలో వాతావరణం కాలుష్యం బోర్డ్ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన సమావేశ అధ్యక్షుడు కాకినాడ జిల్లా రెవిన్యూ అధికారి, పొల్యూషన్ బోర్డ్ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశము నందు న్యాయవాది, ప్రత్తిపాడు నియోజకవర్గం బహుజనుల కూటమి ప్రెసిడెంట్ అయిన శ్రీ పిల్లి బలరాముడు మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధంగా, ప్రజా వ్యతిరేకంగా జరుగుతున్నందున వ్యతిరేకం ద్వారా అభ్యంతరములు తెలుపుతూ సమావేశం నిలుపుదల కోరుతూ రాఘవపట్నం గ్రామ సర్వేనెంబర్ 158 లో సుమారు 15 ఎకరాలు లీజ్ అనుమతుల గురించి ఇచ్చిన ప్రకటన రాఘవపట్నం పంచాయతీ గిరిజన ప్రజల తరపున హాజరు కాబడి రాజకీయంగా ఈ కంపెనీ ద్వారా జరుగుతున్న ప్రజా నష్టమును కూలం కుశంగా నివేదించడం జరిగింది. అందులో భాగంగా కంపెనీ అంతర్గత లాబింగ్లు చేస్తూ రాఘవపట్నం పంచాయతీ ప్రజల అభిమతం గాని, సలహాలు గాని, సూచనలు గాని తీసుకునే అవకాశం లేకుండా ఈ సమావేశం వివరములను ప్రజలకు తెలియపరచకుండా, రహస్య మార్గం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ రాజకీయ అండదండలతో అధికారులతో చేయించుకునే ఉద్దేశంతో కిరాయికి తెచ్చిన ప్రజల ద్వారా జరుగుతున్నందున తక్షణమే నిలుపుదల చేయించి ప్రజల సమక్షమున జరిగించాలని డిమాండ్ చేసి ఉన్నారు. అదేవిధంగా రాఘవపట్నం పంచాయతీలో ప్రజాభిప్రాయ సేకరణ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతూ ఉందని ఈ పంచాయతీ మరియు అనుబంధ గ్రామాలకు స్థిరంగా ప్రయోజనం చేకూర్చుడం భవిష్యత్ తరాలకు పర్యావరణ మరియు ఆర్థిక ప్రమాదం నుండి రక్షించడం కోసం పంచాయతీ తీర్మానించలేదని పైగా రాజకీయ ప్రమేయంతో ప్రజా ప్రతినిధులు అంతర్గత రహస్య లావాదేవీలు జరిపి వ్యక్తిగత ప్రయోజనాలు పొంది ప్రజలు మనోభావాలు దెబ్బ తీశారని మార్పులకు అధికారులు కృషి చేయలేదని సర్వేనెంబర్, రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు ఇరిగేషన్ ద్వారా కాలువ నీరు, వరి పైరు, పొలాలు కలుస్తాం కాబట్టి కొండలను మాయం చేసి తద్వారా ప్రజల జీవకోటికి నష్టం జరుగుతాది అని తెలుసికుడా నిర్లక్ష్యం వహించి అధికార, పదవి దుర్వినియోగంతో రహస్య కార్యక్రమంగా ఉంది అని ఈ అనుమతులు గాని ఇస్తే పశువులు, గొర్రెలు, మేకలు పెంపకం దారులు జీవాల మేతకు ఇబ్బందులు వస్తాయి అని అనుమతులు నిరాకరించాలని ఈ కొండలను తవ్విస్తే బ్లాస్టింగ్, డ్రిల్లింగ్ జరిగి కొండలు మీద ఆధారపడిన జీవాలు పశువులు ప్రజలు తీవ్రంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోతారని అదేవిధంగా జీడి, మామిడి తోటలు వివిధ రకాల పంటలు కూడా నష్టపోతారని ఈ కొండ త్రవ్వకాల వలన కాలుష్యం ఏర్పడి త్రాగునీరు, సాగునీరు, వాతావరణము కలుషితం అవుతాయని ఈ మైనింగ్ మెటల్ త్రవ్వకాలుగా చెప్పి గ్రానైట్, లాటరైట్ గా కొండల మీద త్రవ్వకాలు జరిపి కొండలు గుట్టలో కనుమరుగు చేస్తారని ఈ సమావేశంలో ఆందోళన వెల గుచ్చారు. స్థానిక యువతకి భాగస్వామ్యంగానే కంపెనీ జవాబిదారితనము రాతపూర్వకంగా లేకుండా మోసము తో వచ్చిన కుట్రలతో పథకం ప్రకారం గా మంజూరు కొరకు వేసిన కార్యక్రమంగా భావించి ఉన్నారు. అదేవిధంగా స్థానిక యువతకి లీజుల మంజూరు చేయాలి కానీ స్థానికేతర్లకు మంజూరు నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పర్యావరణ అటవీ పరిరక్షణ చట్టం 1980, అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006తో సామాజిక సంక్షేమం, అభివృద్ధికి స్థానిక గిరిజన ప్రజల ద్వారానే జరగాలని ఏఎన్ఆర్ తోవ్వకాలను, లీజు మంజూరు ను అనుమతులను ప్రజలచే ప్రజాభిప్రాయం ద్వారానే జరగాలని అలా జరగని కారణంగా ఈ సమావేశమును వెంటనే రద్దుచేసి మరొకసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని పంచాయతీ తీర్మానం ప్రజల కోసము చేసినట్లుగా లేదని గనుక సామాజిక బాధ్యతల గురించి కూడా ప్రకటించాలని గనుక చట్ట వ్యతిరేకంగా వివిధ డిపార్ట్మెంట్లు ఇచ్చిన అధికారులపై సివిల్ క్రిమినల్ చర్యల ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేస్తూ సిఫారసులు అన్నింటిని రద్దు చేస్తూ ఉండే సిఫార్సులు ప్రజాభిష్టం మేర మరొకసారి సమావేశపరచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ బహుజన కూటమి ప్రెసిడెంట్ గాను కూటమి సభ్యులతో హాజరు కాబడి డిమాండ్ చేయడమైనది ఈ కూటమి సభ్యులు కార్యదర్శి మరియు సామాజిక సేవకార్యకర్త ,సుర్ల శ్రీనివాస్ ఉప కార్యదర్శి కొత్తపల్లి అర్జున్ రావు, నేతల కొండబాబు, కట్టు అప్పారావు, సత్య ప్రకాష్, తారక్ తదితరులు పాల్గొన్నారు.



## 12వ తేదీ తలపెట్టిన మన్యం బంద్ కు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య సంపూర్ణ మద్దతు

### - కారం దారయ్య

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో పిట్టా ప్రసాద్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఏపీజిఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ, 12 వ తేదీ తలపెట్టిన మన్యం బందుకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అలాగే శాసనసభ స్పీకర్ ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతం పై చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆదివాసి గిరిజనులందరికి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కూటమి ప్రభుత్వంపై, సభాపతి పై రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీల అందరిని కలుపుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్టా వీరయ్య బంధం నాగేశ్వరరావు కరటం వెంకటేశ్వరరావు మడివి కామయ్య బంధం అర్జున్ కంగాల గంగరాజు మడకం దుర్గారావు తాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించండి

### రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




ఉభయగోదావరి జిల్లాల పట్టబదులు ఎమ్మెల్సీగా వీరభద్ర రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కోరారు. బుట్టాయగూడెం లోని తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజవర్గం క్యాంప్ కార్యాలయంలో గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమి నాయకులతో చర్చించారు. పేరబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యూనిట్ ఇంచార్జ్, క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ పోలవరం బొరగం శ్రీనివాసులు కోరారు. అనంతరం ఎ పి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్, డిగ్రీ కాలేజ్ ల నందు ఉపాధ్యాయలను ఎమ్మెల్సీ ఓటు పేరాబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు 1వ నెంబర్ పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరిశీలకులు పుచ్చ విజయ్ కుమార్, నియోజవర్గం పరిశీలకుడు అనపర్తి వెంకట్ నారాయణ , తెలుగుదేశం పార్టీ నాయకులు మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, ఆలపాటి ఫణికిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం సీ.హె చ్.సీ లో గుండె నొప్పికి వైద్యం -అందుబాటులో రూ. 50 వేల విలువైన ఇంజక్షన్

**- ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**- ఇప్పటికే ఎటపాక మండలోని ఓ వ్యకి కి గుండెనొప్పి రావటంతో ఈ ఇంజక్షన్ చేసి ప్రాణాలు కాపాడిన వైద్యులు.**

ప్రజాభూమి, వి.ఆర్.పురం






కూనవరం మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గుండె నొప్పికి సంబంధించిన ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు కూనవరం మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ కె మహేష్ బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గుండె నొప్పికి గురైన వారు వెంటనే కోతులగుట్ట ఆసుపత్రికి వచ్చినట్లయితే ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి రూ. 50వేల విలువైన టెనిస్ట్ ప్లేజ్ ఇంజక్షన్ ఇవ్వడం జరుతుందని తెలిపారు. ఇప్పటికే ఎటపాక మండలోని ఓ వ్యకి కి గుండెనొప్పి రావడంతో కోతులగుట్ట సీ హె. సీ కి బంధువులు వెంటనే తీసుకు రావడంతో అతనికి రూ. 50 వేల విలువైన ఈ టెనిస్ట్ ప్లేజ్ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని, ఈ అవకాశంతో అతని ప్రాణాలు కాపాడామని తెలిపారు. ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉండడం తోనే ఆ వ్యక్తి ప్రాణాన్ని కాపాడగ లిగామని తెలిపారు. గుండె నొప్పికి సంబంధించిన ఇంజక్షన్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కూనవరం, వర రామచంద్రాపురం, ఎటపాక, మండలాలలోని గుండె సమస్యలతో బాధపడే వారు ఉన్నట్లయితే వెంటనే కూనవరం సీ హె చ్ సీ కి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ తెలిపారు

## నెల రోజులుగామంచినీళ్లు లేక అల్లాడిపోతున్న నగర పంచాయతీలోని ఐదు వార్డుల్లోని ప్రజలు

**- ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఇదిగో అదిగో అంటూ ప్రజలను మభ్యపెట్టిన అధికారులు**


**- సాయిబాబా మెట్టపై ఉన్న పంపింగ్ స్కీం నుండి వచ్చే ప్రధాన పైపులైన్ పై అక్రమ గృహ నిర్మాణం తో ప్రజలు ఇక్కట్లు...**

**- ఎట్టకేలకు పైపులైన్ ఎక్కడ చిదిరిపోయిందో కనిపెట్టిన అధికారులు**

**- అధికారులకు ప్రజా ప్రతినిధులకు జేబులు నింపడం వలనే సుమారు నెల రోజులపాటు మంచినీటి కోసం అల్లాడిన ప్రజలు..**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం నగర పంచాయతీ కి చెందిన కొంతమంది అధికారులు జేబులు నింపితే ఏదైనా చేస్తాని అనేందుకు చక్కని ఉదాహరణ అక్రమ ఇంటి నిర్మాణ వ్యవహారం. ప్రజా సమస్యలను పరిగణలోకి తీసుకొని ఇక్కడ పని చేస్తున్న అధికారులు లంచాలు ఇస్తే ఏదైనా చేస్తారు. ఈ వ్యవహారం పై వివరాల్లోకి వెళితే స్థానిక దిబ్బల పాలెం కు చెందిన 14,వార్డు 15వార్డు ,16,వార్డు 17 వార్డు తో కలిపి ఇతర వార్డులకు స్థానిక సాయి బాబా గుడి వద్ద ఉన్న వాటర్ టేంక్ నుంచి ప్రతీ నిత్యం మంచినీరు విడుదల చేస్తారు. అయితే ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు కుళాయిలు సుమారు 15 రోజులపాటు రాక పోవడం తో నానా అవస్థలు పడుతున్నారు. మంచి నీరు కోసం అల్లాడుతున్న ఆ ప్రాంత ప్రజలు అధికారులను సంప్రదిస్తే పైపులు రిపేరింగ్ కు వచ్చాయని ఒకటి రెండు రోజుల్లో నీరు సప్లై చేస్తామని సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కానీ అక్కడ జరిగింది ఒకటి, అధికారులు ప్రజలకు వివరించింది మరొకటి గా ఉంది . అసలు విషయం మూలాల్లోకి వెళితే నగర పంచాయతీ అధికారులు అనాధికారికంగా పైప్ లైన్ పై ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇచ్చారు. దీనిలో కొంతమంది నాయకులకు, అవినీతి అధికారులకు లంచాలు ఇవ్వడంతో ఇష్టారాజ్యంగా ఇంటి నిర్మాణం అడ్డగోలుగా నిర్మించిన విషయం బైట పడింది. దీంతో ఏ పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలిక గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న ఒక గృహ నిర్మాణం సాయి బాబా మెట్ట పై ఉన్న పంపింగ్ స్కీం నుంచి ప్రధాన పైపు లైన్ ఆ గృహ నిర్మాణం క్రింద పగిలిపోయింది. దీనితో అక్కడ నుంచి వచ్చే మంచి నీరు వృధాగా పోతుంది. ఆ నీరు ఎక్కడ వృధాగా పోతుందో అధికారులకు వర్కర్లకు తెలియని పరిస్థితి ఏర్పడింది. ఆ విధంగా నగర పంచాయతీ అధికారులు నీటి లీకేజీ ను పరిశీలిస్తూ వెళ్లగా నూతనంగా నిర్మించిన ఆ గృహ బెడ్ రూమ్ వరకు త్రవ్వగా ఆ పైప్ లైన్ అక్కడ చిదిగిపోయినట్లుగా గుర్తించారు. నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వారు తీసుకుంటున్న లంచాలకు ఇదే నిదర్శనం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాయిబాబా మెట్ల మీద ఉన్న పంపీస్కీము నుండి దిగువ ప్రాంతాన్ని ఉన్న పట్టణ ప్రజలకు వాటర్ సప్లై చేయడం అరగంటలోపే జరిగిపోతుంది. అయితే దిగువ ప్రాంతాన్న ఉన్న దిబ్బల పాలెంలో చాలా వీధులకు మంచినీటి సరఫరా ఈ సంఘటనతో గత 20 రోజులకు పైగా మంచినీరు ఆగిపోవడం ప్రజలు కష్టాలు అంతా ఇంతా కావు . తక్షణమే ఈ సమస్యను పరిష్కరించ వలసిన అధికా రులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం ఎంతవరకు సబ్బు అని పట్టణవాసులు అధికారులను నిలదీస్తు న్నారు. వార్డుల్లో మంచినీటి సమస్య నానాటికి పెరిగి పోయింది. కొన్ని రోజులైతే నగర పంచాయతీ కుళాయిల ద్వారా చుక్క మంచి నీరురాని పరిస్థితి. ఈ సమస్య జఠిలం కావడంతో ప్రజల నుంచి నిరసనలు ఎదురవుతున్నాయి . ఈ విషయమై నగర్ పంచాయతీ కమిషనర్ వద్దకు స్థానిక విలేకరులు వెళ్ళగా ఆయన అందుబాటులో లేక పోవడంతో చరవాణిలో ఆయనతో మాట్లాడగా ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నగర పంచాయతీ జె ఈ లు వెళ్లి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అయితే ఈ వ్యవహారంపై బాధ్యతమైన అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించగా ప్రజలను దాహార్తిని తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నమన్నారు. ఈ సమస్యను గురువారం ఎట్టకేలకు అధికారులు ఆ గృహ యజమాని పర్మిషన్ ఇవ్వడంతో ఆ అక్రమ గృహ నిర్మాణం వల్ల పైప్ లైన్ చిదిగి పోయిందన గ్రహించి దానికి రిపేరు చేసి ప్రస్తుతానికి మంచినీటి సమస్యను పరిష్కరించారు. కానీ గృహనిర్మాణం ఈ ప్రధాన పైపు లైన్ పై నిర్మించేటప్పుడే అధికారులు జేబులు నింపుకున్న వైనంతో ఈ అడ్డగోలు నిర్మాణాల్ని నిరోధించకపోగా నిర్మాణదారుడుకి అధికారులు వత్తాసు పలకడం వెనుక అవినీతి చాయలు తప్ప మరో కారణం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పైపు లైను పై అక్రమ కట్టడం ఉండడం వల్ల మరోసారి పైప్ లైన్ కు డేమేజ్ అయ్యే అవకాశం లేకపోలేదని ప్రజలు అధికారుల తీరుపై ఆక్షేపిస్తున్నారు . ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు సాయిబాబా మెట్ట నుండి వచ్చే ప్రధాన పైపులైనుకు ప్రత్యామ్నాయ మార్గంలో పైపులైన్ వేయాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఇందుకు బాధ్యులైన వారిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు





## మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజును పరామర్శించిన మాజీ హెూం మంత్రి తానేటి వనిత

ప్రజాభూమి,బుట్టాయగూడెం



పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజును రాష్ట్ర మాజీ హెూం మంత్రి తానేటి వనిత పరామర్శించారు. గత నెల 25వ తేదీన బాలరాజు తల్లి మల్లమ్మ మృతి చెందారు. మల్లమ్మ దశదినకర్మ గురువారం బాలరాజు స్వగ్రామం దుద్దుకూరులో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన మాజీ హెూం మంత్రి తానేటి వనిత పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ , వి. సాయిబాల పద్మ ,గోపాలపురం నియోజకవర్గ నాయకులు, ఖాదర్ వలీ, ముల్లంగి శ్రీనివాస, సాలి వేణు, రేగులగుంట సర్పంచ్ శ్రీరామమూర్తి , చెరుకుమిల్లి సర్పంచ్ వివేక్,చాపల రమేష్ బాబు, మాల్లిపూడి సలీం, షేక్ నభి, షేక్ మస్తాన్ భాషా, మల్లిపుడి నాగమణి, గోపాలపురం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేట గుంటలో యనమల దివ్య ఎన్నికల ప్రచారం

## కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటుకు అభ్యర్థన

ప్రజా భూమి తుని



నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా తుని మండలం తేటగుంటలో కాకినాడ మాజీ మేయర్ సుంకర పావనితో కలిసి యనమల దివ్య పర్యటించారు.ఓటర్లను నేరుగా కలిసి పారదర్శక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టబద్రులు మద్దతు ఇవ్వాలని కోరిన ఆమె పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు.సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్‌లతో పాటు అప్పన రమేష్, గజ్జి అప్పలరాజు,కొల్లు సత్యనారాయణ,పప్పు నవీన్, పేరూరి కృష్ణ మూర్తి,చామంతి సత్తిబాబు, చిరంజీవి రాజు, వెంకటేష్, వీరబాబు పప్పు నాగేశ్వర్రావు,వెంకన్న , పప్పు రాజు కలగా శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ నుంచి 8 తేది న కుంభమేళాకు ప్రత్యేక రైలు

## ఫలించిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి: హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో రైల్వే శాఖ కాకినాడ నుండి కుంభమేళాకు మరో ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు ఉత్తరప్రదేశ్ లో ప్రయాగ్ రాజ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహా కుంభమేళా కు హాజరయ్యేందుకు గతంలో రైల్వే శాఖ ఫిబ్రవరి 20న కాకినాడ నుండి ప్రయోగరాజ్ కు ఏసీ బోగీలతో ప్రత్యేక రైలు ఏర్పాటు చేసింది. అయితే భక్తుల నుండి వస్తున్న డిమాండ్ దృష్టి ఉంచుకుని సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా ఏసీ తో పాటు స్లీపర్ క్లాస్ బోగీలతో అదనంగా మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జనవరి 20న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ ఫిబ్రవరి 8న మరో అదనపు రైలును ఏర్పాటు చేసింది. 07095 నెంబర్ తో కాకినాడలో ఫిబ్రవరి 8న మధ్యాహ్నం 2.30 గం. బయలుదేరే ప్రత్యేక రైలు రెండు రోజుల తర్వాత ప్రయాగ్ రాజ్ కు చేరుకోనుంది. ఈ సందర్భంగా భక్తుల డిమాండ్ దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు కాకినాడ జిల్లా ప్రజలు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...

ప్రజా భూమి గోకవరం:



మండలంలోని కొత్తపల్లి గ్రామ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి కాకినాడ జిల్లా బెండపూడి గ్రామానికి చెందిన గోసాల సతీష్ అనే యువకుడు తన స్నేహితుడితో కలిసి గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటికీ వచ్చాడు. ద్విచక్ర వాహనం పై కొత్తపల్లి నుంచి జగ్గంపేట మార్గంలో వెళ్తుండగా ఆదర్శ కళాశాల దాటిన తరువాత మలుపులో బైక్ అదుపు తప్పి డివైడర్ను ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గాయపడిన సతీష్ ను గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు..

# ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కల్పించాలి - ఎంపీడీవో నాతి బుజ్జి.

ప్రజా భూమి గండేపల్లి.



ఉపాదా మీ పథకంలో ప్రతికూలికి వంద రోజులు పని కల్పించేలా చూడాలని అదేవిధంగా ప్రతికూలికి 300 రూపాయలు వచ్చే విధంగా పని చేయించాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో నాతి బుజ్జి చూసించారు. గురువారం గండేపల్లి మండలం మురారి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి చెరువు పనిని ఆమె పరిశీలించారు పనిచేస్తున్న వేతనదారులకు మస్తర్లు పరిశీలించారు కొలతలు ప్రకారం పని కల్పించాలని తెలిపారు. అలాగే మురారి గ్రామంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగ భవాని, ఈసీ రమేష్, పంచాయతీ కార్యదర్శి శిరీష ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గంపేట లక్ష్మీ గణపతి ఆలయంలో లక్ష పత్రి పూజ

ప్రజా భూమి జగ్గంపేట






జగ్గంపేట లోని గోకవరం రోడ్ లో నెహ్రూ కాలనీ వద్ద వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం నందు కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి గురువారం లక్ష పత్రీ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు పురాణపండ శేష సాయి శర్మ ఆధ్వర్యం లో సుమారు 9 మంది వేద పండితుల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురాణపండ శేష సాయి శర్మ మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం కృతిక నక్షత్రం సందర్భంగా స్వామి వారికి ఈ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ స్వామి వారిని 2019 వ సంవత్సరం ఫిబ్రవరి 20 న స్వామి విగ్రహం స్థాపించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ప్రతి మంగళవారం స్వామి వారికి ఉద్యోగం , సంతానం , వ్యాపారం , కోర్టు సమస్యలకు పూజలు చేస్తున్నామని , ఆ పూజలకు ప్రతి ఫలం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతకే ఆర్టీసీ తొలి ప్రాధాన్యత.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రయాణికుల భద్రతకే ఆర్టీసీ తొలి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎమ్. శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం డిపోలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ అవగాహనా కార్యక్రమం జరిగింది. కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాకినాడ ఆర్టీవో శివారెడ్డి, ఆర్టీవో మెడికల్ ఆఫీసర్ పద్మావతి, ఎంవిఐ హరినాథ్ రెడ్డి, ఏఎంవిఐ సాయి బాబు,డిపో మేనేజర్ ఎం యు వి మనోహర్, అసిస్టెంట్ ఇంజనీర్ కె ప్రభాకర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ టీ. బాలకృష్ణ పాల్గొన్నారు. డ్రైవర్లు బస్సులు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రమాదములను అరికట్టకు కావలసిన నైపుణ్యములను వివరించినారు. మరియు యాక్సిడెంట్ అయిన డ్రైవర్ల యొక్క కుటుంబ సభ్యులతో ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి ఉన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో సిహెచ్ వెంకటరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్లో పేరా బత్తులరాజశేఖర్ గెలిపించడం కోసం కాలేజీలో ప్రచారంలో పాల్గొన్న వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లో పేరా బత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కాలేజీలో ప్రసారం .మాజీ శాసనసభ్యులు మరియు చైర్మన్ పీల గోవింద్ నారాయణ పిఠాపురం నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎలక్షన్లో పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈరోజు పిఠాపురం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ఎన్ వర్మ పీలగోవింద వాసిరెడ్డి ఏసుదాసు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందరం కలిసి ఎస్ఎఫ్ఐ స్కూలు, నారాయణ స్కూల్ ఆదిత్య, స్కూల్ ఆదర్శ స్కూల్లో గల పట్టభద్రులు టీచర్స్ ను అందరినీ కలిసి కూటమి బలపరిచిన అభ్యర్థి పెరరాబత్తుల రాజశేఖర్ కి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్ కి ఎప్పుడు నుంచో పెండింగ్ అన్న ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు ఇవన్నీ వచ్చాక కూటమి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్ అందరికి కూడా సపోర్ట్ గా ఉండి వారి నిలబడే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తా ఉంది అని చెప్పి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కొండేపూడి ప్రకాష్, పిల్లి చిన్న, కౌన్సిలర్లు బంగారు బాబు మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల గెలుపే లక్ష్యం : జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గురువారం జగ్గంపేట రాజమండ్రి రోడ్ లో గల పరిణయ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఉభయగోదావరి జిల్లాల పట్టబత్తుల ఎమ్మెల్సీ పే రాబత్తుల రాజశేఖర్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన, బిజెపి ఇన్చార్జి లు తుమ్మలపల్లి రమేష్, దాట్ల కృష్ణ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నిబద్ధతకు మారుపేరుగా, పార్టీకు విశేష సేవలు అందించిన విద్యావంతుడు, ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు గ్రామ గ్రామాన ఓటర్లతో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు 6,500 ఓటర్లు ఉన్నారని, ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వివరించి ఓటు అడగాలని సూచించారు. నియోజవర్గంలో ఉన్న 14 మంది బూత్ ఇన్చార్జిలను సమన్వయం చేసుకుంటూ కూటమి నాయకులు ముందుకెళ్లాలన్నారు. విద్యావంతులైన ఓటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పురోభివృద్ధి కోసం చేస్తున్న సేవలను వివరించి ఓటు వేసేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం,, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17 న ఇర్రిపాకలో శ్రీశ్రీశ్రీ శివకేశవ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం

## శరవేగంగా కొన సాగుతున్న పనులు

## పనులు పరిశీలించిన టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గురువారం పండితులతో కలిసి టీటీడీ బోర్డు నెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలోనిర్వహించిన కోటి పార్దేవ శివలింగాల మహా రుద్రాభిషేకం నిర్వహించి ఏలేరు నదిలో నిక్షిప్తం చేసిన ప్రదేశంలో శ్రీశ్రీశ్రీ శివకేశవల ప్రతిష్ట మహోత్సవం ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని 17వ తేదీ ఉదయం 11: 55 నిమిషాలకు ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి శివ కేశవులను దర్శించుకుని తరిస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రాచీన ఇతిహాసాలలో శివుడు కేశవుడు ఒకే స్థలంలో ఉండి భకులను ఆశీర్వదిస్తే ఆ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని ప్రగాఢ నమ్మకంతో భక్తులు విశ్వసిస్తారని ఈ ప్రాంతంలో శివ కేశవులను ప్రతిష్టిస్తున్నామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాణింగపల్లి సత్య పవన్ కుమార్ ఆచార్యులు, నిరంజన ఆచార్యులు, కామేశ్వర శర్మ, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, కాంద్రు శ్రీనివాసరావు, ఫణీంద్ర, గోవింద్, గద్దె నాని, కానూరి కాసులు, నామసాని త్రాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమచికిత్స మాత్రమే అందించాలి

ప్రజా భూమి జగ్గంపేట



కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్( ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ జిల్లా జగ్గంపేట గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నూరుద్దీన్ బాషా అధ్యక్షత న గురువారం జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ వెనుక షాదీఖానాలో కాకినాడ వారి మౌర్య హాస్పిటల్ ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ పుల్ల ప్రసాద్ ఎంబిబిఎస్ ఎం ఎస్ ఎం సి హెచ్ యూరాలజీ సమస్యలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రెండు మండలాల పీఎంపీ సభ్యులు ప్రాథమిక వైద్యము చేసుకోవాలని, గ్రామాల్లో ఎంతమంది సభ్యులు ఉన్నారు, ఒక్కొక్క గ్రామానికి ఎంతమంది ఉన్నారు, వాళ్ళు ఏ సంఘంలో ఉన్నారు అని ఆరా తీసారు. ప్రతి పీఎంపీ ప్రతి సంవత్సరం సంఘానికి రెన్యువల్స్ కట్టుకొని సంఘానికి కట్టుబడి అందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఉండాలని సూచించారు. మీ పరిధిలో ప్రాథమిక వైద్యం చేసుకుని రోడ్లమీద యాక్సిడెంట్లు అయినటువంటి కేసులు ఏమైనా ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేయవలెనని అన్నారు. మీ రెండు మండలాల్లో 50 మంది సభ్యులు ఉన్నట్టు తెలిసినదే కానీ ఈ రోజున 30 మంది వచ్చారు. మిగతా సభ్యులు కూడా వచ్చి ప్రతినెల మీ మీటింగ్లకు హాజరు కావాలని అలాగే గ్రామాల్లో ఉన్న పీఎంపీ సభ్యులు రెన్యూవల్స్ పూర్తిచేసుకుని మీ పేర్లు బయోడేటా అంతా నాకు 15 రోజుల్లో అందజేయవలెనని తెలిపారు. అలాగే ప్రతి సభ్యుడు పోస్టుఆఫీస్ లో జీవిత బీమా చెల్లిస్తే 10 లక్షల బీమా మీ కుటుంబీకులకు ఆసరా ఉంటుందని అలాగే ప్రతి మీటింగ్ కి ఒక క్వాలిఫైడ్ డాక్టర్ గారిని తప్పించుకొని వారి దగ్గర ట్రైనింగ్ తీసుకుని కొత్త కొత్త విషయాలు కొత్త కొత్త మందులు ఏమైనా ఉంటే తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘునందన్,సభ్యులు నాగరాజు, రమణ,సుబ్బారావు,ఎస్కే వలీషా, ఎ సత్యనారాయణ, వీవీఎస్ మూర్తి, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలతో డీసీఎల్ జాయింట్ మీటింగ్

## ప్రస్తావనకు వచ్చిన జిల్లా కార్మికవర్గ సమస్యలు స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కార్మిక శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక కార్మికుల సమస్యలపై కేంద్ర కార్మిక సంఘాలతో డిసిఎల్ పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాయింట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలలో పెరుగుతున్న వలస కార్మికులను ప్రభావాన్ని తగ్గించి స్థానికులకు ఉపాధి కల్పించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే జిల్లాలో భారీ పరిశ్రమలు సైతం కార్మిక చట్టాల నుండి మినహాయించబడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు రెగ్యులర్ ప్రాతిపదికన సేఫ్టీ చెకింగ్ లు చేయాలని కోరారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఈ కాలంలో మూతపడ్డాయని వాటిని ప్రభుత్వమే తెరిపించే ప్రయత్నం చేయడం ద్వారా ఉన్న ఉపాధిని కాపాడాలని కోరారు. జిజిహెచ్ లో పనిచేసే మెస్, శానిటేషన్ కార్మికులకు గత కాంట్రాక్టర్ చెల్లించాల్సిన పీఎఫ్ బకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా డి సి ఎల్ పోలిశెట్టి శ్రీనివాస్మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసంఘటిత కార్మికులందరికీ చేత ఈ శ్రమ నమోదు చేయించాలని కార్మిక సంఘాలను కోరారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తమ పరిధి కాని సమస్యలను ఆయా డిపార్ట్మెంట్ లకు అందజేస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల పై ట్రంపు అమానుష చర్యలను ఖండించక పోవడం సిగ్గుచేటు

## ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి జగ్గంపేట.



భారతీయులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమానుష చర్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట ట్రావెలర్స్ బంగ్లాలో నిరసన ధర్నా నిర్వహించారు. ట్రంప్ అమానుష చర్యలను ఖండిస్తూ నినదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అమెరికాలో అనధికారకంగా ఉంటున్నారు అనే వంకతో సుమారు 205 మంది భారతీయులకు కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి, వారి పట్ల అమానుషంగా ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించారు. యుద్ధ విమానంలో భారతీయుల పై ఇంత అమానుషంగా ప్రవర్తిం చిన ట్రంపు చర్యలను భారత్ ప్రభుత్వం ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అన్యాయంగా మిలిటరీ విమానాల్లో సంకెళ్లు వేసి మరి అమానుషంగా పంపిస్తుంటే మన విశ్వ గురు ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు.ఈ సంఘటనపై ఖండించవలసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఖండించకుండా అదే ట్రంప్ తో చర్చలు జరపడానికి అమెరికా వెళ్ళడానికి సిద్ధపడ్డాడు అన్నారు. దేశంలో నిరుద్యోగ శాతం విపరీతంగా పెరిగిపోయిందని, గత్యంతరం లేక స్వదేశంలో భుక్తి లేక పరాయి దేశం భుక్తి కోసం వలస వెళ్లి, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్వదేశంలో ఉద్యోగాలు కల్పిస్తే నిరుద్యోగులకు ఈ దుస్థితి పట్టేది కాదని వాపోయారు.అమెరికా నుండి వచ్చిన వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించి తక్షణం వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, నాయకులు కె రామలింగేశ్వరరావు,సురేష్ జాన్,(పిడిఎస్‌యు(వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు 18, మైనారిటీలకు 43 రాయితీ రుణాల యూనిట్లు మంజూరు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలానికి సంబంధించి షెడ్యూల్ కులాలకు 18, ముస్లిం మైనారిటీలకు 43 రాయితీ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మండల అభివృద్ధి అధికారి ఆర్.రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆటో, ట్రాక్టర్, మొబైల్ ఫుడ్ ట్రక్, కోత యంత్రం, క్యాటరింగ్, బ్యూటీషియన్, కూరగాయలు, కిరాణా షాప్ వంటి వాటి ఏర్పాటుకు ఈ రాయితీ రుణాల మంజూరు చేస్తున్నామని చెప్పారు. యూనిట్లను బట్టి ఒక రూ.లక్ష నుంచి రూ.పది లక్షల వరకు రుణం అందిస్తారని, ఇందులో 50 శాతం ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ల ద్వారా రాయితీ అందిస్తుందని చెప్పారు. రెండు రోజుల్లో దరఖాస్తు అవకాశం కల్పించనున్నామని వివరించారు. దరఖాస్తు కాపీలు అందించాలి ఇప్పటికే బీసీ, ఈబీసీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ప్రతుల జిరాక్స్ లను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని ఎంపీడీవో రమణారెడ్డి సూచించారు. వీటిని పరిశీలించి అర్హుల జాబితా తయారు చేసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు.

# వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలి



ప్రజాభూమి, పులివెందుల

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్సై విష్ణు నారాయణ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్, పార్నపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రికా ర్డులు, నిబంధనల పాటించని వాహనాదారుల పై రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి జరిమా నాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డులను కలిగి ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు, మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన వాహనదారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన ప్రధమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్స్

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని మహిళా డిగ్రీ కళా శాలలో ప్రధమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్సు జువాలజీ డిపా ర్ట్మెంట్ హెచ్.ఓ. డి డాక్టర్. యు.శ్రీనిత ప్రారంభిం చారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ .బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడడానికి, అనారో గ్యాన్ని,చిన్న గాయాలను,సాధారణ శరీర రుగ్మత లను నిపుణుల వైద్యము అందే వరకు తాత్కాలి కంగా చేసే వైద్య విధానమని తెలియజేశారు. డాక్టర్.సి.బాలనారాయణ మాట్లాడుతూ ప్రధమ చికిత్స వలన ప్రాణాలు కాపాడి రోగికి ధైర్యం అందించాలని,ప్రధమ చికిత్స విధానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలియచేశారు. కోర్స్ కన్వీనర్ డాక్టర్.యు.శ్రీనిత మాట్లాడుతూ ప్రాణాన్ని నిల పడం, కట్టుకట్టడం, రక్తం పోకుండా ఆపడం, ఊపిరి ఆడడం కష్టముగా ఉన్నప్పుడు కృత్రిమ శ్వాస ఇవ్వడం, ఉన్న గాయాన్ని ఎక్కువ కాకుండా చూడడం,బాధనుండి బయటపడ డానికి సహాయ ము చేయడం,ప్రధమ చికిత్స అవసరం ఉన్న పరిస్థితులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సమ యంలో,వ్యక్తి మంటలలో చిక్కుకున్నప్పుడు, పాము కాటుకు గురైనప్పుడు, రక్తం ఎక్కువ పోతున్న సమయంలో, వ్యక్తి ఉరి వేసుకొనే ప్రయత్నంలో ఆయాస పడుతున్నప్పుడు ప్రధమ చికిత్స చాలా అవసరం కనుక ఈ కోర్సు ప్రారంభిం చడం జరిగింది. జంతు శాస్త్ర అధ్యాపకుడు జనా ర్ధన మాట్లాడుతూ కృత్రిమ శ్వాస పద్ధతి ద్వారా శ్వాస అందేటట్లు చేయాలి వెంటనే వైద్యుని దగ్గరకు మానవుని తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రాచమల్లు మునిరత్నమ్మ కు ఎంపీ అవినాష్ రెడ్డి నివాళి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తల్లి రాచమల్లు మునిరత్నమ్మ చిత్రపటానికి గురువారం కడప ఎంపీ అవినాష్ రెడ్డి నివాళులర్పించారు. ఇటీవల మరణించిన మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద రెడ్డి తల్లి రాచమల్లు మునిరత్నమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన కడప జిల్లా పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జేష్టాది శారద, ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారు ముని రెడ్డి, సి.ఎస్. ఖాజామోహిద్దీన్, ప్రొద్దుటూరు నియోజకవర్గం బిసి అధ్యక్షుడు భీమునిపల్లె నాగరాజు, రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు వరి కూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025లో రన్నర్ అప్ గా నిలిచిన కడప జిల్లా జట్టు



ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

కాకినాడలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగిన 1వ ఎన్టీఆర్ మెమోరియల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో కడప జిల్లా అద్భుత ప్రదర్శనను కనబరిచింది. ఈ పోటీల్లో విన్ తైక్వాండో అకాడమీ కీలక పాత్ర పోషించింది. కడప జిల్లా మొత్తం 9 స్వర్ణ, 4 రజత, 4 కాంస్య పతకాలను సాధించి ఓవరాల్ రన్నరప్ స్థానం దక్కించుకుంది. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను కోచ్‌లు కమల్, రాజేశ్, ఏపిఎస్పీడిసిఎల్ బిసి ప్రెసిడెంట్ మురళీ మోహన్ అభినందించారు. **పతక విజేతలు:** స్వర్ణ పతకం– ఈశ్వరి – మహిత – సత్యభామ – హెూషికా – కీర్తన – దినేష్ – తనిష్ – విజయ్ సుందర్ రాజు – హేమరజత పతకం: – నిహాల్ – తేజస్వి – త్రివేణి – మోక్షిత కాంస్య పతకం: – భరత్ – ఫరియా – ష్యామ్ – యోగి సాధించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్స్, యజమానులకు రోడ్డు భద్రతపై అవగాహనా సమావేశం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ప్రొద్దుటూరు లోని ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్స్ మరియు యజమానులకు రోడ్డు భద్రతపై అవగాహనా సమావేశం నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, అతివేగం మరియు రోడ్డు భద్రతకు సంబంధించిన ఇతర సమస్యలపై వారికి స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషను లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టూ టౌన్ సీఐ యుగంధర్, ఎస్సైలు ధనుంజయ, రాఘవేంద్ర, ప్రొద్దుటూరు ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం: 9 గంటలు నిరంతర విద్యుత్ ఇవ్వాలి

## కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి

ప్రజాభూమి, పులివెందుల



వ్యవసాయానికి తొమ్మిది గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయ కుడు వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారం లో కూటమి ప్రభుత్వం 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగిస్తామని రైతులకు హామీని చ్చారని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఉచిత విద్యుత్ ని 7 గంటలు మాత్రమే సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం శోచనీయ మన్నారు. ప్రస్తుతం అరటి టన్ను రూ. 25 వేల రూపాయలు పలుకుతోందని,ఇలాంటి సమయంలో విద్యుత్ సరఫరా ఏడు గంటలకు ప్రభుత్వం కుదిస్తే రైతుల పరిస్థితి ఎట్లా అన్నారు. అప్పుడే ఎండలు ముదిరాయని పోను పోను ఎండలు ఎక్కువ అవుతావని ఆయన అన్నారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, రైతు నడ్డి విరిచేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శిం చారు. జిల్లాలోని సాగులో ఉన్న అరటి, చీని పంటలను దృష్టిలో ఉంచుకుని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

# డిప్యూటీ సిఎం పవన్ ఆరోగ్యం మెరుగు పడాలని గండి క్షేత్రం లో ప్రత్యేక పూజలు

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగు పడేందుకు గండి క్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు. గురువారం గండి క్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా తమ పార్టీ అధినేత జ్వరం, వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న సంగతి తెలిసిందేనని చెప్పారు. వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని శ్రీ ఆంజనేయ స్వామికి టెంకాయలు కొట్టి పూజలు చేశామని చెప్పారు. ఆయన నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, యదావిధిగా పాలనా యంత్రాంగంలో పాల్గొనాలని కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ యువ నాయకులు నాగమల్లికార్జున, మహబూబ్ బాషా, ఆది తదితరులు పాల్గొన్నారని రవిశంకర్ తెలిపారు.

# ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## - మూవ్ మెంట్ ఫర్ అండ్ జస్టిస్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇమామ్,మౌజన్ల గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలని మూవ్ మెంట్ ఫర్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్ కోరారు. గురువారం వారు ఈ విషయమై పట్టణంలోని సైదా గారి వీధిలో వున్న మన ప్రజా సేవా సమితి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు గౌరవనీయులు ఎమ్మెల్సీ షరీఫ్ కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ గత సంవత్సరం డిసెంబర్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలు ఇమామ్ కు 10,000, మౌజన్ కు 5,000 ఇవ్వడానికి ఏట 90 కోట్లు ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటన చేశారని, ప్రకటన తర్వాత మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ 2024 ఏప్రిల్ నెల నుండి ఇమామ్, మౌజన్ల జీతాలు ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేశారని, ఉత్తర్వులు జారీ చేసి నేటికి రెండు నెలలు అయినా ఇప్పటి వరకు బ్యాంకులో నిధులు జమ చేయలేదని వివరించారు. పది నెలల నుండి జీతాలు అందకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించగలరని, మార్చి ఒకటో తేదీ నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతుందని, జీతాలు ఇస్తే రంజాన్ లో సామాగ్రి వస్తువులు తెచ్చుకోవడానికి వీలవుతుందని, లేని పక్షంలో పస్తులు ఉండవలసి వస్తుందని తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇమామ్ మౌజన్ల జీతాలు వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, కార్యదర్శి రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం,సభ్యులు ముక్తార్,అల్లా బకాష్,హనీఫ్, ఎంపీజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మందులు తప్పనిసరిగా వేయించుకోవాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



తల్లిదండ్రులు తమ పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు తప్పనిసరిగా వేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మరియు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అర్బన్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహిం చారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నులి పురుగులను నులిమేద్దాం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న నులిపురుగుల నివారణ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 10 వ తేదిన జాతీయ నులిపురుగుల దినం కావున పట్టణం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్, కాలేజీల నందు వున్న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపల పిల్లలందరికి నులిపురుగుల నివారణ కోసం ఆల్బం డజోల్ మాత్రలు వేస్తారని, నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వాంతులు, వీరేచనాలు, బరువు తగ్గడం పోష కాల లోపం, నీరసం మొదలగు లక్షణాలు వుంటాయని, ఈ నులిపురుగుల సంక్రమణను తగ్గించడానికి గోళ్ళను చిన్నవిగా, శుభ్రంగా వుంచుకోవడం, శుభ్రమైన నీటిని త్రాగడం, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండా వుండడం, మరుగు దొడ్డిని వాడడం, ఆహారాన్ని కప్పి వుంచడం, కూరగాయలను మరియు పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం, ఏదైనా తిన్నకముందు మరియు తిన్న తర్వాత, మరుగు దొడ్డి వాడిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటివి చెయ్యాలని ప్రజలందరూ మీ పిల్లలకు సంవత్సరానికి రెండుసార్లు అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్ మరియు కాలేజీ ల నందు వేసే ఆల్బండజోల్ మాత్రలు వేయించి ఆరోగ్యంగా వుండేలా చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హైమావతి, అర్బన్ వైద్యాధికారులు డాక్టర్ నజీర్ బాష, డాక్టర్ మౌనిక, డాక్టర్ హిమబిందు, డాక్టర్ భరత్, డాక్టర్ అలీం, డాక్టర్ పద్మిని, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభారాణి, హెచ్ఇఓ సుబ్బరాయుడు, సూపర్ వైజర్ జయమ్మ, సిఓ లు సుబ్బారెడ్డి, శ్రీదేవి, నాగజ్యోతి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# తాము చేసిన అభివృద్ధి కనిపీయకపోవడం హాస్యాస్పదం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




తాము చేసిన అభివృద్ధి కనిపీయకపోవడం హాస్యాస్పదమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ తెలిపారు. గురువారం స్థానిక వసంతపేట లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమది అరాచక పాలన అని, తాము అభివృద్ధి చేయలేదని తెలిపిన ముక్తియార్ ఆయన వార్డులో తమ పాలనలో జరిగిన బిజిఆర్ రోడ్డు అభివృద్ధిని గమనించాలని, మున్సిపాలిటీ లో తాము చేసిన అభివృద్ధి ని తెలుసుకోవాలన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తో నిధులు తేవాలని సూచించారు. ఇప్పుడు అధిక బడ్జెట్ అంటున్న టిడిపి నాయకులు గతంలో ఎందుకు తెలపలేదని ప్రశ్నించారు. వారు మార్కెట్ పూర్తి చేయని పక్షంలో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని వివరించారు. జనవరి 31న జరిగిన కౌన్సిల్ సమావేశానికి చట్టబద్ధత లేదని మరో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి చేసిన వ్యాఖ్యలను ముక్తియార్ ఖండిస్తూ ఆ సమావేశం చట్ట ప్రకారమే జరిగిందని తెలపడం అవివేకమన్నారు. మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి జనవరి 30వ తేదీన సమావేశం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ మల్లికార్జున కు, కౌన్సిలర్లకు, మీడియా కు తెలిపారని, మున్సిపల్ ఛైర్మన్ వాయిదా వేసిన సమావేశాన్ని తిరిగి నిర్వహించ రాదని ఏపి మున్సిపల్ మ్యాన్యువల్ లో వుందని స్పష్టం చేశారు. తాము ఓడినా ప్రజల హృదయాలలో వున్నామని, కూటమి నేతలకు కేవలం ఈవీఎం బాక్స్ లలోనే తప్పా ప్రజా హృదయాలలో స్థానం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నడింపల్లి చాంద్ బాష, కింగ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన అమీర్ సినిమాస్ ఏసి థియేటర్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



స్థానిక వాసవీ సర్కిల్ సమీపంలో బేపారి అమీర్ నూతనంగా ఏర్పాటు చేసిన అమీర్ సినిమాస్ ను గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా థియేటర్ యాజమాన్యం మాట్లాడుతూ గతంలో తమ భారత్ థియేటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద తిరిగి తమ మరో థియేటర్ అమీర్ సినిమాస్ ను కూడా ప్రారంభించడం ఆనందకరమన్నారు. ప్రొద్దుటూరు పట్టణ, సమీప ప్రాంతాలలో నివసించే ప్రజలు రావటానికి అనువైన ప్రదేశంలో నిర్మించామని తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాలలో వుండే అనుభూతి కలిగేలా థియేటర్ రూపొందించామని వివరించారు. కపుల్ సీట్లు, ప్రత్యేక సీట్లు కూడా అందుబాటులో వున్నాయని తెలిపారు. ప్రొద్దుటూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ లో కూడా టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు బద్వేలి శ్రీనివాసులు రెడ్డి, మారుతీ ప్రసాద్ రెడ్డి, థియేటర్ యాజమాన్యం బేపారి అమీర్, ఫిరోజ్, ఫయాజ్, ఇంతియాజ్, జాకీర్, ఆరీఫ్, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందించిన చైర్మన్

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. పిహెచ్సి వైద్యాధికారి రాజ్ కుమార్ 82 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. అనంతరం గర్భవతులకు చైర్మన్ పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన జీవితకాలం గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందిస్తానన్నారు. ప్రభుత్వ వైద్యశాలలోనే గర్భవతులు వైద్య చికిత్సలు చేయించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గర్భవతులకు సూచించారు. అవసరమైతే గర్భవతులకు అవసరమైన మందులను కూడా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సీతా మహాలక్ష్మి, పీహెచ్ ఎన్ జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.ఎస్.యు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### -పి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ఈ నెల 21,22 వ తేదీలలో జరిగే ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర మంజుల కోరారు. గురువారం హిందూపురం పట్టణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ. 3580 కోట్ల ఫీ రీయంబర్స్ మెంట్ ను విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీలను అరికట్టాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికివందనం వెంటనే విడుదల చేయాలన్నారు. మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ ఉద్యమాలకు సిద్దమవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫి వుల్లా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్యు నాయకులు వంశీ, సురేష్, గిరీష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సన్మానించిన బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా ఇటీవల నూతనంగా బాధ్య తలు స్వీకరించిన డిఈ రమేష్ కుమార్ ను గురువారం బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సన్మా నించారు. మాజీ మున్సి పల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో డి రమేష్ కుమార్ నివాసంలో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. హిందూపురం పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధులు కోరగా చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళతానని, ప్రజలందరి సహకారంతో హిందూపురం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కంది పంట కొనుగోలు కేంద్రాల వెంటనే ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి, రాప్తాడు



మండల కేంద్రంలో వెంటనే కంది పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు తాసిల్దార్ కార్యాలయం ముందు గురువారం నిరసన చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులందరూ కంది పంటను శుద్ధి చేసి నెలల తరబడి ఇంట్లో నిలువ చేసుకున్నారని ఇంతవరకు కందులు కొనుగోల కేంద్రాల ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని తక్షణమే ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ విషయం తెలుసుకున్న తాసిల్దార్ విజయ కుమారి ఏడవ తేదీ నుండి కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతులయ్య , సుబ్బిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఇంజనీర్ సరెండర్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు

### -స్థానికంగానే విధులు నిర్వహించాలని మధ్యంతర ఉత్తర్వులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్న బాలసుబ్రమణ్యంను ఈ నెల 1వ తేదీన మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ చీఫ్ కు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై బాలసుబ్రమణ్యం హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇరు వర్గాల వాదనలను విన్న హైకోర్టు మున్సిపల్ ఇంజనీర్ సరెండర్ ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. ఇంజనీర్ ను అక్కడే విధులను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా హిందూ పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్ బాలసుబ్రమణ్యం కు, మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సంఘం శ్రీనివాసుల మధ్య సఖ్యత లేకపోవడంతో ఆయన్ను సరెండర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే మున్సిపల్ కమిషనర్ కు సరెండర్ చేసే అధికారాలు లేకపోయినప్పటికీ తనను సరెండర్ చేశారని మనస్తాపానికి గురైన ఇంజనీర్ బాలసుబ్రమణ్యం హైకోర్టును ఆశ్రయించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం సరెండర్ ను సస్పెండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కు సరెండర్ చేసే పరిధి లేదని ఉత్తర్వులు పేర్కొంది. దీంతో ఇంజనీర్ బాలసుబ్రమణ్యం త్వరలోనే ఇక్కడ బాధ్యతలు చేపట్టనున్నారు.

## కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచండి.

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి**
**10 వతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయండి.**
**మంత్రి నారా లోకేష్ చొరవతో గత వైసిపి పాలనలో బకాయి ఉన్న రూ.718 కోట్లు విద్యార్థుల పెండింగ్ బకాయిలు చెల్లింపు**
**పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి, పుట్టపర్తి :



కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యాశాఖ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న విద్య సమస్యలపై విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష నిర్వహించారు.సమీక్షకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, డీఈవో కిష్టయ్య హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ పేద కుటుంబాలకు చెందిన వారేనని వారికి కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఎంతో ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతోందని , అందుకు తగ్గట్లుగా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై తక్షణం గుర్తించి వాటిని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు ,ఫర్నిచర్ తోపాటు విద్యార్థుల రికార్డులను భద్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎంఈఓ లకు , ప్రభుత్వం ప్రధాన ఉపాధ్యాయులకు ఉందనీ ఎమ్మెల్యే తెలిపారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థుల రికార్డులతో పాటు ఉపాధ్యాయులకు ,విద్యార్థులకు సంబంధించిన మెటీరియల్స్ ,ఇతర ప్రభుత్వ సామాగ్రిని అత్యంత భద్రంగా ఉండే విధంగా నైట్ వాచ్మెన్లను నియమించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా లేని చోట వెంటనే వారిని భర్తీ చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడు జరిగే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోవాలని నియోజకవర్గంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా అందుకు తగిన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గదుల కొరత , మరుగుదొడ్ల సమస్య త్రాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో నాడు -నేడు కింద చాలా ప్రభుత్వ పాఠశాలల్లో గదుల నిర్మాణ పనులు , భవనాల నిర్మాణ పనులు జరిగాయని కొన్నిచోట్ల నిధుల సమస్యతో అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయని కొంతమంది ఎంఈవోలు ఎమ్మెల్యే జ్యూస్కి తీసుకువచ్చారు అలాంటి వాటిపై తనకు నివేదికలు ఇస్తే మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో చాలాచోట్ల ఎంఆర్సి భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటికి మరమ్మతులు లేదా నూతన భవనాలు నిర్మించే విధంగా ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఎక్కడ డ్రాప్ ఔట్స్ ఉండకూడదని అందుకు విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ప్రాధాన్యత పై అవగాహన కల్పించి విద్యార్థులను సక్రమంగా బడికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో పుట్టపర్తి నియోజకవర్గం లో ఎక్కడా మూత పడకూడదని అందుకు తగినంత మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే విధంగా విద్యాశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను కోరారు. ప్రభుత్వం నుంచి విద్యార్థుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు బడ్జెట్ను కేటాయించిందని అందుకు తగ్గట్టుగా విద్యా బోధన ఉండాలని తెలిపారు. గత వైసిపి పాలనలో బకాయి పడిన విద్యార్థుల పెండింగ్ బిల్లులను మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రూ.718 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఏమాత్రం రాజీ పడదని అన్నారు. విద్యార్థుల నాణ్యమైన బోధన ప్రభుత్వ పాఠశాలలోనే ఎక్కువ లభిస్తుందని అర్హత ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారనే విషయాన్ని విద్యార్థుల తల్లిదం డ్రులకు విద్యా శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ బడులే మిన్న అనే విధంగా పుట్టపర్తి నియోజకవర్గం లో విద్యాశాఖ పని చేయాలని సూచించారు. సమీక్షలో నియోజకవర్గానికి సంబంధించిన 6 మండలాల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్ ,మోహన్ బాబు ,జయచంద్ర ,రెడ్డప్ప, ప్రసాద్, ఖాదరవలి,రమణ,సురేష్,జిలాన్‌భాష పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం - తెదేపా నాయకులు ధర్మవరపు మురళి

ప్రజాభూమి ,రాప్తాడు



ప్రమాదవశాత్తు మూడు లక్షల విలువ చేసే పశుగ్రాసం అగ్నికి ఆహుతైన విషయం తెలుసుకొని రైతు దండు నారాయణ స్వామికి భరోసా కల్పించి , తెదేపా పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఓదార్చి మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మారం మురళి స్థానిక తెదేపా నాయకులు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు . ఈ సందర్భంగా స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఆయన అగ్నికి ఆహుతైన పశు గ్రాసాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం తరఫున రావలసిన నష్ట పరిహారానికి నివేదికలు పంపి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. అదేవిధంగా వచ్చేది వేసవి కాలమని రైతులందరూ పశుగ్రాసాన్ని జాగ్రత్తగా కాపాడు కోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , తెదేపా నాయకులు గోనిపట్ల శ్రీనివాసులు సర్పంచ్ సాకే తిరుపాల్ ,సాకే జయరాములు , చితకొండ బీరన్న , జూటూరు రామకృష్ణ ,అంపాపురం జయప్ప ,శ్రీధర్ రామినేపల్లి రాము ,జెసిబి కుల్లాయప్ప తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యలు పట్టని ప్రజా ప్రతినిధులు-ప్రజా ప్రతినిధులకు తగ్గట్టు మండల స్థాయి అధికారులు

### -అరగంటలోనే ముగిసిన మండల సర్వే సమావేశం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సినీ నటుడు, నందమూరి బాలకృష్ణ ప్రాతినిత్యం వహిస్తున్న హిందూపురం శాసనసభ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలు పరిష్కారం అవసరం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు అనుగుణంగానే మండల ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు తగ్గట్టుగా మండల స్థాయి అధికారులు సైతం వ్యవహరిస్తున్నారు. దీనికి నిదర్శనం హిందూపురం మండలం సర్వసభ్య సమావేశం. గురువారం ఉదయం 10 గంటలకు మండల సమావేశ హాలులో ప్రారంభం కావాల్సిన మండల స్థాయి సమావేశానికి సకాలంలో హాజరు కావాల్సిన ఎం.పి.పి. వైస్ ఎంపిపిలు, ఎంపీటీసీలు, చివరకు సర్పంచులు సైతం పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. ఈ ప్రజా ప్రతినిధులకు తగ్గట్టుగా మండల స్థాయిలో ఉన్న అధికారులు, పంచాయతీ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు సైతం పూర్తిస్థాయి లో సమావేశానికి హాజరు కాలేదు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగే మండల స్థాయి సమావేశానికి ఉపాధ్యక్షులతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీలు, సర్పంచులు తప్పని సరిగా హాజరై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంటుంది. అదే విధంగా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల అధికారులు ఈ సమావేశాలకు హాజరై, వారి వారి శాఖలకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించాల్సి ఉంది. దీంతోపాటు ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పథకాల గురించి సైతం ప్రజాప్రతినిధులకు అధికారులు వివరించాల్సి ఉంది. అయితే ఈ సమావేశానికి అటు ప్రజా ప్రతినిధులు గాని ఇటు అధికారులు కానీ పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం గమనార్హం, ఇన్చార్జ్ ఎంపిడిఓ శివకుమార్ తో పాటు అధికారులు మండల వ్యాప్తంగా 15 మంది ఎంపిటిసిలకు ఫోన్ చేసి రమ్మని చెప్పినా సకాలంలో పట్టుమని 10 మంది సైతం హాజరు కాలేదు. దీంతో మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమావేశాన్ని ఒక గంట పాటు వాయిదా వేస్తున్నట్లు ఎంపిపి రత్నమ్మ ప్రకటించారు. అనంతరం మళ్లీ అధికారులు ఫోన్ చేసి సమావేశానికి హాజరు కావాలని ఎంపిటిసిలను కోరారు. దీంతో అందుబాటులో ఉన్న 5 మంది ఎంపిటిసిలు సమావేశానికి వచ్చారు. కోరం ఉండడంతో సమావేశాన్ని మధ్యాహ్నం 12.40 గంటలకు ఎంపిపి రత్నమ్మ ప్రారంభించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సురేంద్ర నాయక్, డిప్యూటి తహసీల్దార్ మైనుద్దీన్, గృహ నిర్మాణ శాఖ ఎఈ నారాయణ రెడ్డి, పంచాయితీ రాజ్, రోడ్డు భవనాల శాఖ ఎఈలు వేణుగోపాల్, మోహన్, ఎన్ఐఆర్ జిఎస్ అధికారిణి లలిత, ఎంఈఓ గంగప్ప, పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వివరాలను వివరించారు. వెంటనే సమావేశం ముగించారు. మండలంలో 14 గ్రామ పంచాయితీలు ఉండగా 14 మంది సర్పంచులు, 15 మంది ఎంపిటిసిలు వారి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన కనీసం సమావేశం 2గంటలకు పైగా పడుతుంది. అయితే హాజరైన అరకొర మంది సైతం ఒక్క సమస్యను సైతం అధికారులు దృష్టికి తీసుకు రాలేదు. కేవలం అధికారులు మాత్రం వారి శాఖల ప్రగతిని వివరించి సమావేశాన్ని మమ అనిపించడంపై ప్రజల్లో విమర్శలు వినపిస్తున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో నీటి సమస్య, పారిశుద్ధ్యం, నూతన రేషన్ కార్డు ల కోసం ఎంతో మంది దరఖాస్తులు చేసుకోవడానికి వేచి ఉన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో ప్రజలు ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నారు. ఆ సమస్యలను సమావేశంలో చర్చించి, పరిష్కారం చూపాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు వీటిపై ఏ మాత్రం దృష్టి సారించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం.

## సమైఖ్యత కోసం ఉద్యమించిన నేత ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

### మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దేశంలో హిందూ , ముస్లింల సమైఖ్యత కోసం తన చివరి శ్వాస వరకు ఉద్యమించిన గొప్ప నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ అని మున్సిపల్ చైర్మెన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 136వ జయంతి వేడుకలు గురువారం పట్టణంలోని అబ్దుల్ గఫార్ ఖాన్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం సబీహా బాను అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మాజీ మున్సిపల్ చైర్మెన్ అనిల్ కుమార్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. తొలుత విద్యార్థులతో కలిసి అందరూ కేక్ కట్ చేసి, విద్యార్థులకు తినిపించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, సరిహద్దు గాంధీగా ప్రసిద్ధి చెందిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఒక గొప్ప పోరాటంలో ప్రజలను నడిపించిన నిజమైన విశిష్ట నాయకులలో ఒకరని అన్నారు. ఆయన లోతైన మతపరమైన వ్యక్తి, నిబద్ధత కలిగిన సామాజిక సంస్కర్త, పాష్టో భాష యొక్క ఉద్వేగ భరితమైన న్యాయవాది, భారతదేశ ఐక్యతను విశ్వసించేవారని తెలిపారు. అన్నింటికంటే ముఖ్యంగా దృఢమైన గాంధేయవాది అన్నారు. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భారతదేశ స్వేచ్ఛ, హిందూ- ముస్లిం ఐక్యతకు అంకితభావంతో ఉన్న గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన రెండు దేశాల సిద్ధాంతాన్ని ఎప్పుడూ అంగీకరించ లేదని, భారతదేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారని, హిందువులు, ముస్లింలు ఒకే దేశంగా ఐక్యంగా ఉండాలని ఆయన సమర్థించారన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తికి 1987లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందన్నారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని అబ్దుల్ గఫార్ ఖాన్, అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డైమాండ్ బాబా, ఫాజిల్, అజ్మత్, పలువురు కౌన్సిలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677